


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 25 సెప్టెంబర్ 2025 | 17 పేజీలు




## ఉపాధి శిక్షణలతో కళకళలాడుతున్న
# మహిళ ప్రాంగణాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం
- ప్రతి మహిళ మహిళా సంఘాల్లో చేరాలి
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- ఎరువుల సరఫరా బాధ్యత మహిళా సంఘాలకే..
- ఆర్థికంగా ఎదుగుతున్న మహిళా సంఘాల సభ్యులు
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- పోషణ్ మహా, బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మంత్రులు

2లో



# గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కృషి

## - సీఎం సహాయ నిధి పేదల వరం
## - రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

సూర్య పెగడపల్లి

రాష్ట్రం లోని మారుమూల గ్రామాలు, ప్రతి గిరిజన తండాకు రహదారుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలం లోని కీచులాటపల్లి గ్రామం నుండి ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామం వరకు ఎనిమిది కోట్ల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన రహదారి నిర్మాణం పనులను బుధవారం మంత్రి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అక్కడి రైతులు రహదారి నిర్మాణం వల్ల ఎదుర్కుంటున్న సమస్యలను తెలియజేయగా, రైతుల అభీష్టం మేరకే రహదారి నిర్మాణం చేపడతామని, రహదారి నిర్మాణం వల్ల ఏ ఒక్క రైతులకు ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యతయని, ప్రతి గిరిజన తండాకు రహదారి, సంక్షేమ భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం (మిగతా 2లో)



# ఆఖరి మజిలీకి అవస్థలు


- తుది వీడ్కోలుకు అష్టకష్టాలు
- సౌకర్యాల లేమితో ఇబ్బందులు.
- చీకట్లోనే తుది వీడ్కోలు..



సూర్య మెట్‌పల్లి:-

మృతుల ఆఖరి ప్రయాణం గౌరవంగా జరపాలన్నది అందరి ఆకాంక్ష. ఈ క్రమంలోనే గత ప్రభుత్వం పల్లెల్లో, పట్టణాల్లో వైకుంఠధామాల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. స్మశాన వాటికల్లో సౌకర్యాలు, సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన ప్రత్యేక నిధులను కేటాయించింది. గ్రామాల్లో అయితే పల్లెకో వైకుంఠధామం, పట్టణాల్లో అయితే జనాభా ప్రతిపాదికన నాలుగైదు వైకుంఠ దామాలు ఉండేలా చర్యలు చేపట్టింది. కానీ వాటి నిర్వహణ మాత్రం అరకొరగా మారింది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్ కేంద్రంలో ఆఖరి మజిలీ లో అవస్థలే ఎదురవుతున్నాయి. 2లో





# చంద్రఘంట అలంకారంలో శ్రీ దేవీ అమ్మవారు

సూర్య, వేములవాడ

2లో

# బతుకమ్మ పండుగ వందల ఏళ్ల నాటి సాంప్రదాయం

- శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బతుకమ్మ సంబురాలు

8లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి



# ఉపాధి శిక్షణలతో కళకళలాడుతున్న మహిళా ప్రాంగణాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గత ప్రభుత్వ పాలనలో శిథిలావస్థకు చేరిన మహిళ ప్రాంగణాలు ప్రస్తుతం మహిళలకు స్వయం ఉపాధి రంగాల్లో శిక్షణ ఇస్తూ కళకళలాడుతున్నాయని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా, శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం)లో బ్యూటీషియన్, టైలరింగ్, జ్యూట్ బ్యాగ్, ఆటో డ్రైవింగ్లో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం, పోషణ మాస ఉత్సవం, బతుకమ్మ ఉత్సవాలకు మంత్రి సీతక్క రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి హాజర య్యారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారని అన్నారు. ఇందులో భాగంగా మహిళల స్వయం ఉపాధి కోసం ఇప్పటికే 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణం అందజేశామని తెలిపారు. శిథిలావస్థకు చేరిన రాష్ట్రంలోని పది మహిళా ప్రాంగణాలను మళ్ళీ శిక్షణకు సిద్ధం చేసి 10 కోట్ల రూపాయల కేటాయించామని అన్నారు. మహిళలకు పలు రకాల శిక్షణలు ఇస్తూ మహిళా ఇస్తూప్రాంగణాలు కళకళలా డుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. నారాయణపేట మహిళా సంఘాల 11 మంది సభ్యులు పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి ఆరు నెలల్లోనే 13 లక్షల ఆదాయాన్ని ఆర్జించిన విషయాన్ని గుర్తు చేశారు.



ఇవే కాకుండా సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తున్నామని, వీటిని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగు తున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలతో పాటు పదిలక్షల రూపాయల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ కార్య క్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కలెక్టర్, పోలీస్ కమిషనర్ను అభినందించారు. అభివృద్ధికి సలహాలు ఇవ్వాలని సూచించారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న సీజన్లో ఎరువుల సరఫరా మహిళా రానున్న సీజన్లో సంఘాల ద్వారానే చేస్తామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలు విజయవంతంగా నిర్వహించాయని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఎరువుల సరఫరా కూడా విజయవంతం అవుతుందని అన్నారు. మహిళా ప్రాంగణంలో విజయవంతంగా ఆటో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు డ్రైవింగ్ లైసెన్సు ఫీజు భరిస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు వినియోగించుకొని సుమారు 225 కోట్ల ప్రయాణాలు చేశారని, తద్వారా 7500 కోట్ల రూపాయల ఆదా పొందారని అన్నారు. హైదరాబాదులో మహిళలకు ఐదువేల ఎలక్ట్రికల్ ఆటోలు తీసుకురానున్నామని తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరాలని సూచించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న వివిధ శిక్షణలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక సాధికారత సాధించాలని సూచించారు.మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని అన్నారు. విభిన్నంగా ఆలోచించి ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇప్పించడం అభినంద నీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిష్ట మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆఖరి మజిలీకి అవస్థలు

**సూర్య మెట్పల్లి:-**

**- వైకుంఠధామంలో అన్ని సమస్యలే..**

ప్రతి వైకుంఠధామం లో బోరు, విద్యుత్, స్నానాల గదులు అన్ని సౌకర్యాలు ఉండాలి కానీ, అవేం పట్టించుకోకుండా అధికారులు వైకుంఠ ధామాలను వదిలేశారు. చివరికి ఎవరైనా అంత్య క్రియలకు తీసుకువెళ్తే అన్ని సమస్యలే ఎదుర వుతున్నాయి. మున్సిపల్ అధికారులు పట్టిం చుకున్న దాఖలాలు లేవు. నిర్మాణంలోనే నాణ్యత పాటించకపోవడంతో కొన్ని వైకుంఠధామాలు అసౌకర్యంగా ఉన్నాయి. కొన్ని చోట్ల వైకుంఠ దామాలలో నీటి వసతి, స్నానపు గదులు, విద్యుత్ వ్యవస్థ లేకపోవడంతో అసౌకర్యంగా ఉన్నాయి. పట్టణంలోని బోయవాడలో ఉన్న హిందూ శ్మశాన వాటిక సమస్యల వలయంలో చిక్కుకున్నది. శ్మశాన వాటికలో కరెంటు లేక నిత్యం చీకట్లు అలుముకుంటున్నాయి. మెట్పల్లి మున్సిపల్ అధికారులు ఆ శ్మశానవాటికను పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

**- బురద రోడ్డు, చీకటి స్మశానం, నీళ్ళు కరువు..**

పట్టణంలోని బోయవాడ హిందూ స్మశాన వాటికకు వెళ్లాలంటే బురద రోడ్డు నుండి అష్టకష్టాలు పడుతూ వెళ్లి అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తుంది. ఎవరైనా రాత్రి పూట మరణిస్తే స్మశానం కు వెళ్ళాలంటే వీధి దీపాలు లేకపోవడంతో చీకట్లోనే వెళ్లాల్సివస్తుంది. స్మశానం కు చేరిన తర్వాత స్మశానంలో సెల్ ఫోన్ వెలుతురులో భయం భయంతో అంత్య క్రియలు పూర్తి చేయాల్సి వస్తుంది. గత రెండు రోజుల క్రితం బోయవాడలో ఒక వ్యక్తి మరణించగా అంత్యక్రియలు నిర్వహించేందుకు బురదలో అష్టకష్టాలు పడుతూ వెళ్లి చీకట్లోనే అంత్యక్రియలు నిర్వహించారు.స్నానాల గదులు, నీళ్ల సౌకర్యం లేకపోవడంతో ట్యాంకర్ ద్వారా నీటిని తెచ్చుకొని రోడ్డు పై స్నానాలు ఆచరిం చారు. లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ దామం లో అసౌకర్యాలు ఉండడంతో ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని సన్మానించిన బిజెపి నాయకులు

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం మండల ప్రజల రవాణా కష్టాలు తీర్చడం కోసం తన వంతు కృషిచేసి , మానేరు వాగు పై వంతెన కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషిచేసిన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణను కరీంనగర్ లోని మహాశక్తి దేవాలయం వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుల్లెల పవన్ కుమార్, సొల్లు అజయ్ వర్మలు సన్మానించారు. గన్నేరువరం మండల ప్రజల చిరకాల వాంఛ మానేరు వాగుపై వంతెన నిర్మాణాన్ని పూర్తిచేయాలనే సంకల్పంతో కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఉన్నారని, ఆ దిశలోనే స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో రూ.77 కోట్ల నిధులను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సాధించి వంతెన నిర్మాణ పనులకు మోక్షం కల్పించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుల్లెల రాము తాళ్లపల్లి పరశురాం గుడెల్లి మల్లేశం తదితరులు ఉన్నారు.



# గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

ఎంపిడిఓ కార్యాలయంలో 78 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 16,87,500 విలువ గల సీఎం సహాయనిధి చెక్కుల తో పాటుగా నాలుగు నెలల క్రితం విద్యుత్ షాక్ తో మరణించిన సంచర్ల గ్రామానికి చెందిన ఎడ్ల రాజేందర్ రెడ్డి మరణించగా విద్యుత్ శాఖ నుండి వచ్చిన అయిదు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి పేదవారికి కార్పోరేట్ వైద్యం అందించాలని ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పదిలక్షల వరకు పరిమితి పెంచామని ఆరోగ్యశ్రీ కిందకు రాని వైద్యం చేసుకున్నవారికి ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందజేస్తున్నామని సీఎం సహాయనిధి పేదలకు వరం అని అన్నారు.ఎవరికి ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవచ్చు అని మీలో ఉంటూ మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ట్రాన్స్కో ఎస్ ఈ సుదర్శనం, ఎ డి ఈ వరుణ్ కుమార్,డి సి ఓ మనోజ్ కుమార్, తహశీల్దార్ ఆనంద్ కుమార్,ఆర్ ఐ శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,నాయకులు సంధి మల్లారెడ్డి, కదారి తిరుపతి, అమీరిశెట్టి మల్లా రెడ్డి,పూసల తిరుపతి,మందపల్లి అంజయ్య, కుంచె రాజేందర్, కొండా మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను ఎలిగేడు మండ లంలోని పలు గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల 02 వేల 088 రూపాయల విలువ గల చెక్కులను స్థానిక నాయ కులతో కలిసి బుధవారం పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ పేదలకు అండగా కాంగ్రెస్ సర్కార్ పని చేస్తుందని కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. నియోజ కవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసి ల్దార్ యాకన్న, మండల అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు,సంతోష్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో రక్తదానం గొప్పది

## - టౌన్ సిఐ కరుణాకర్

**సూర్య హుజురాబాద్**



మనం చేసే అన్ని దానాల్లోకెల్లా రక్త దానం గొప్పదని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో చందుపట్ల వెంకటేష్ స్మారక రక్తదాన శిబిరం ఆలయ ఫౌండేషన్, గ్రామ అభివృద్ధి కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ శిబిరాన్ని హుజురాబాద్ టౌన్ సిఐ టి. కరుణాకర్, డాక్టర్ తొగరు విద్యాసాగర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన శిబిరం తన కుమారుని పేరిట నిర్వహించడానికి స్వర్గీయ వెంకటేష్ తండ్రి తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్దన్ ముందుకు రావడం అభినందనీయ మన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉండడం, రక్తదాన శిబిరం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజన కారి అవుతుందన్నారు. అనంతరం స్వర్గీయ వెంకటేష్ తండ్రి చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒక రక్తపు చుక్క అనేక మంది ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. గ్రామ తరంగ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరీంనగర్ ఆధ్వర్యంలో దాతలకు ప్రధానమంత్రి సురక్ష రెండు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవునూరి కిరణ్, కంకణాల పరశురాములు, మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, ఆవుల రమేష్, దేవునూరి బాబు, రవీందర్, నందిపేట పరమేశ్వర్, సందేల వెంకన్న, గాదె గుణ సాగర్, బండ అజయ్, కాలేశ్వరం సల్మాన్, గాజుల హరీష్, మంతెన సురేందర్, మామిడి రవీందర్, బొల్లావేని రాజు, ఎలకపల్లి మనీ, బొల్లవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హై లెవెల్ బ్రిడ్జి కాంట్రాక్ట్ రద్దుచేసి,
# అధికారులపై చర్యలు తీసుకోవాలి

**- లారీలలో... లక్షలు విలువ చేసే సలాకా మాయం - అక్రమంగా అమ్ముకున్న సలాకాను రికవరీ చేయాలి**

**- కాంట్రాక్ట్ రద్దుచేసి బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి - మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం**

**సూర్య గంభీరావుపేట**



హై లెవెల్ బ్రిడ్జి కాంట్రాక్ట్ రద్దు చేసి, ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలని,కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు కుమ్మక్కై పాత లో లెవెల్ వంతెన నుండి తీసిన లక్షలు విలువ చేసే సలా కాను లారీల కొద్దీ అక్రమంగా అమ్ముకున్నారని మాజీ ఎమ్మెల్యే టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం ఆరోపించారు. బుధవారం గంభీరావుపేట లింగన్నపేట మానేరు వాగు పై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను పరిశీలించి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జులై నెలలో రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి హై లెవెల్ బ్రిడ్జిపై పూర్తి అంశాలు లేక ద్వారా అందించానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పాటిరాజం హయాంలో ఇక్కడి స్థానిక అవసరాల నిమిత్తం మానేరు వాగుపై లో లెవెల్ వంతెన నిర్మించామన్నారు. అనవసరంగా పాత లో లెవెల్ వంతెన కూల్చివేశారని, దాని నుండి తీసిన లక్షలు విలువ చేసే లారీలకు కొద్ది సలహాను కాంట్రాక్టర్ అధికారులు కుమ్మక్కై అమ్ముకున్నారని, వెంటనే వారిపై చర్యలు తీసుకుని సలాకాను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం రూ. 10కోట్ల నిధులతో బ్రిడ్జి పనులు ప్రారంభించిన మూడు సంవత్సరాలు గడిచిన నేటికీ 10 శాతం కూడా పనులు పూర్తి కాకపోవడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. కామారెడ్డి సిద్దిపేట ప్రధాన రహదారి కావడంతో ప్రతిరోజు వందల సంఖ్యలో బస్సులు వివిధ రకాల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. పాత లో లెవెల్ వంతెన ఎవరు కూల్చమన్నారో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంత పెద్ద ప్రధాన రహదారి రాకపోకలు బంద్ అయితే పట్టించుకునే నాధుడే లేడన్నారు. సదరు కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టి బ్రిడ్జి కాంట్రాక్టు రద్దు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెంటనే హై లెవెల్ బ్రిడ్జి కొరకు కొత్త టెండర్ పిలవాలని, కామారెడ్డి సిద్దిపేట రాకపోకల కొరకు తాత్కాలిక రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు.

**- రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డికి లేఖ**

రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి జులై నెలలో హై లెవెల్ బ్రిడ్జి, రాకపోకల, ప్రాంత సమస్యలపై లేక అందించినట్లు కటకం మృత్యుం జయం తెలిపారు.

**- ఆర్ అండ్ బి, ఈఎన్సీతో ఫోన్లో మాట్లాడిన మృత్యుంజయం..**

ఆర్ అండ్ బి ఈఎన్‌సి మధుసూదన్ రెడ్డితో కటకం మృత్యుంజయం ఫోన్లో మాట్లాడారు. సదర్ కాంట్రాక్టర్ హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని వెంటనే అతడిని బ్లాక్ లిస్టులో పెట్టి కొత్త టెండర్ పిలవాలని వివరించారు. శాశ్వత వంతెన లేకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారని తాత్కాలిక వంతెన ఏర్పాటు చేయాలని చెప్పడంతో, తొందరలోనే హై లెవెల్ బ్రిడ్జిని సందర్శించి చర్యలు తీసుకుంటామని మధుసూదన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు కోటలింగం గెరిగంటి రాజానర్సు బాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్వీర్ నాయకులు అక్కపెల్లి బాలయ్య ఎర్ర నర్సయ్య వేషాల వెంకటి భాస్కర్ నాయక్ గౌరీ శంకర్ పెదవేణి మల్లయ్య రాజ బోయిన లచ్చయ్య వెంకటి లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలోని సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.విద్యార్థినులు అందమైన వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో హోరెత్తించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్, వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ శుక్లా విచ్చేసి బతుకమ్మ పండుగ విశిష్టతను, గొప్పతనాన్ని విద్యార్థినులకు వివరించారు.అందమైన బతుకమ్మలను పేర్చిన విద్యార్థినిలను అభినందించారు. దుర్గాదేవి ఆశీస్సులతో విద్యార్థినులు చదువులలో చక్కగా రాణించి కళాశాలకు మంచి పేరు తీసుకొనిరావాలని కోరారు. బతుకమ్మ పాటలు పాడిన విద్యార్థినులకు బహుమతులు అందించారు.కళాశాల ప్రిన్సిపాల్ జి. వనజ కుమారి మాట్లాడుతూ ప్రకృతిని దేవతగా కొలిచే తెలంగాణ ఆడబిడ్డల పండుగ అయిన బతుకమ్మ పండుగను ప్రతి యేటా బాలికల కళాశాలలో ఘనంగా నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ఆచార సంప్రదాయాలను, సంస్కృతి వైభవాలను కొనసాగించే భాధ్యత విద్యార్థినులపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు మురళీ, సీతారాము, సునీత, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్,నవీన్ రెడ్డి, అఫ్రోజ్ సుల్తానా, ఎం.సునీత, జబీ ఉల్లా, గంగరాజు, కృష్ణవేణి, షాహిదాలతోపాటు ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఊరు ఊరికో జమ్మి చెట్టు... గుడి గుడికో జమ్మి చెట్టు...

**సూర్య బోయినపల్లి**



గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన 'ఊరు ఊరికో జమ్మి చెట్టు, గుడి గుడికో జమ్మి చెట్టు' కార్యక్రమంలో భాగంగా, బుధవారం బోయినీపల్లి మండలం తడగొండలో శ్రీ దుర్గా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నెలకొల్పిన శ్రీ దుర్గామాత వద్ద పూజలు నిర్వహించి, అనంతరం జమ్మి మొక్క నాటారు. దుర్గామాత మాల ధరించిన భవానీలు అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానిలు, గ్రామస్థులు, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో, నవరాత్రులలో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవిగా అవతారధారణ చేశారు.బుధవారం పుణ్యదినాన అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విశిష్టంగా అలంకరించబడిన అమ్మవారు, మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆనందశోభితులను చేశాయి. మండప పరిసరాలు దేవి స్మరణతో మార్మోగిపోతూ భక్తిశ్రద్ధలు వెల్లివిరిచిన దృశ్యాన్ని తలపించాయి.

**- అన్నదాన కార్యక్రమం- అన్నపూర్ణ దేవికి సమర్పణ**

ఈ దివ్య అవకాశాన్ని పురస్కరించుకుని, హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి పైగా భక్తులకు సత్కార భోజనం ఏర్పాటు చేయబడింది. కార్యక్రమం ఎంతో సుశ్రుతంగా సాగిందని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. అన్నదానానికి సహకారం అందించిన భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజేష్ శర్మ, ఉత్సవ సమితి అధ్యక్షుడు బాలకృష్ణ, దేవిమాలధారణ సభ్యులు గొడుగు హరి, మామిడి సంజీవ్, వెంకట్ రెడ్డి, అంతగిరి వినయ్, ఏర్రోజు సంతోష్, కొయ్యడ చందు, రామకృష్ణ, అంతటి శ్రీనివాస్, సాధుల రాకేష్, మామిడి శ్రీనివాస్, సతీష్, సాయి, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోత నిలిపివేత 3.29 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు ఎత్తిపోత నిలిపివేశారు.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.29 టిఎంసి నీరు నిల్వ వుందని అధికారులు తెలిపారు.గత మూడు రోజులు ఒక పంపు ద్వారా ఎత్తిపోయగా బుధవారంకు 3.29 టిఎంసిలు చేరాయి.బతుకమ్మ, దసరా సెలవులతో రిజర్వాయర్‌కు సందర్శకుల తాకిడి పెరిగింది.

## వరదకు పంట నష్టపోయిన రైతులకు లయన్స్ క్లబ్ చేయుత

**- బియ్యం, నిత్యవసర వస్తువుల పంపిణీ**

**సూర్య గంభీరావుపేట**



ఎగువ మానేరు వరద తాకిడికి మానేరు నది పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఇంటర్నేషనల్ వారి సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 13 లక్షల విలువైన నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని నర్మాల గ్రామంలో 18 మంది రైతులకు అలాగే మండల కేంద్రంలోని 8 మంది రైతులకు ఒక్కో కుటుంబానికి సుమారు రూ.5వేలు విలువైన 27 రకాల నిత్యావసర సరుకులు అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండ రాములు, వైస్ డిస్టిక్ గవర్నర్ బద్రేశం, జోన్ చైర్ పర్సన్ కోట సతీష్, పిడి జి అనంతుల శివప్రసాద్, జిఎల్‌టి కోఆర్డినేటర్ ఇనగుర్తి రమేష్, ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ బాధ్యులు నందికిషన్, ముత్యాల శ్రీని వాస్ రెడ్డి, పయ్యావుల రామచంద్రం, కొమిరిశెట్టి తిరుప, సద్ది లక్ష్మారెడ్డి, రావుల ముత్యం రెడ్డి, గొర్రె మల్లేష్, నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఎడ బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగడ్డలో చోరి

**సూర్య చందుర్తి**

పోలీస్‌ల కథనం ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన బైరగోని అనిత మంగళవారం రోజున రాత్రి టీవీ చూస్తూ తన భర్త పిల్లలు 9 గంటలకు పడుకోగా,తాను బిడిలు చేసుకుంటూ రాత్రి11 గంటలకు ఫోన్ పక్కన పెట్టి పడుకోగా,తిరిగి ఉదయం నిద్ర లేచి చూసే సారికి, ఇంటి తలుపులు తెరిచి ఉండగా, పుస్తెలతాడు సెల్ ఫోన్ కనిపించకపో వడంతో ఇంటిలో వెతికిన దొరకలేదని, ప్రతి రోజు ఉదయం 5 గంటలకు పొలం పనులకు వెళ్లే తన భర్తకి, వేరే సెల్‌ఫోన్‌తో ఫోన్ చేసి అడగగా పొలం పనులకు వెళ్లేటప్పుడు ఇంటి తలుపులు తెరిచి వెళ్ళాను అని తెలిపినాడని,ఎవరో గుర్తు తెలియని వ్యక్తి తన పుస్తెలతాడు,సెల్ ఫోన్‌ని దొంగ లించినారని అనిత ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారి స్తున్నట్లు చందుర్తి ఎస్సై జె.రమేష్ తెలిపారు.

## హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

**సూర్య, ముస్తాబాద్**



హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ఎస్ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ జిల్లా సహ కార్యవాహ్ వుచ్చిడి పద్మారెడ్డి గారు పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ చీకోడ్ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా వుచ్చిడి పద్మారెడ్డి పాల్గొని ఆయన ప్రసంగించారు.1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు,స్వ ఆధారిత జీవనం, పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ఎస్ఎస్‌ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 6 నామపూర్ ఉపమండల పరిదిలోని 4 గ్రామాల నుండి 26 మంది గణవేశదారి స్వయంసేవకులు, 6 గురు బాల స్వయం సేవకులు, 14 మంది హిందూ బంధువులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం కృషి

## - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర బ్యాంకు లింకేజీ ద్వారా ఋణ సౌకర్యం కల్పించి వారిచే నిర్వహించే శ్రీ సిద్ధి వినాయక మహిళ సంఘం క్యాంటిన్‌ను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యం గా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసున్నదని ఆయన అన్నారు.మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.మహిళల ఆర్థిక ఎదుగుదల కోసం బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేయటం గొప్ప కార్యక్రమం అని,క్యాంటీన్లు,సోలార్ ప్రాజెక్ట్,అర్‌టిసి అద్దె బస్‌లు,పిండి వంటలు,చేతి వృత్తులు,పచ్చళ్ళు,వ్యవసాయ యాంత్రీకరణ డ్రోన్లు,స్టీల్ బ్యాంక్ ఇలా మహిళలతో అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు.మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం కృషి చేస్తుందనీ,క్యాంటీన్ లలో ప్లాస్టిక్ లేకుండా స్టీల్ వసతులు వాడి పర్యావరణానికి మేలు చేసే విధంగా మహిళలు చొరవ తీసుకోవాలని తెలిపారు.రాయికల్ పట్టణం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని,ముఖ్యమంత్రి 15 కోట్ల రూపా యలు నిధులు మంజూరు చేయ టం జరిగిందని అన్నారు.వాటిని అభివృద్ధి పనులకు ఉపయోగిం చేందుకు అధికారులు ప్రతిపా దనలు సిద్ధం చేస్తున్నారు అని అన్నారు.ప్రజలు,మహిళలు అంత తమకు అండగా ఉండాలని రాయి కల్ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నా రు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్, మెప్మ ఏ.ఓ.శ్రీనివాస్ గౌడ్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, డి.ఏం.సి. సునీత, టి.ఏం.సి.శరణ్య, రాయికల్ పట్టణ,మండల నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడానికి గల పరీక్షలను ప్రజలు వినియోగించుకోవాలి

## - అదనపు కలెక్టర్ బిఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



క్యాన్సర్‌ను ఎర్లీ స్టేజ్‌లో గుర్తించడానికి ఎన్నో రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఈ అవకాశంను వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత అన్నారు. బుధవారం స్థానిక మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రోటరీ క్లబ్ ఆఫీస్ సంస్థల సహకారంతో ఒమేగా, సుశ్రుత క్యాన్సర్ ప్రైవేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్ధారణ శిబిరం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఒమేగా, సుశ్రుత హాస్పిటల్స్ యొక్క ప్రముఖ వైద్యులు డాక్టర్ రణదీప్ రెడ్డి ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందని ప్రజలందరూ వీరి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. హెల్త్ కేర్ ప్రొవైడర్లు అందరూ హెపటైటిస్ బి వ్యాక్సిన్ తీసుకోవాల్సిందని, ప్రజల్లో కూడా దీని యొక్క ఆవశ్యకతను వివరించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటేండ్ డాక్టర్ కృష్ణమూర్తి, ఆర్ఎంవోలు డాక్టర్ సుమన్, డాక్టర్ గీతిక, డాక్టర్ ఏ శ్రీనివాస్,ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అర్చన, ఇండియన్ రెడ్ క్రాస్ రోటరీ క్లబ్ అధ్యక్షులు మంచాల కృష్ణ, వైద్యాధికారులు, డీపీఓ రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరీష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**సూర్య మెట్‌పల్లి**



ఇబ్రహీంపట్నం మండలం బర్దిపూర్‌లో విద్యుత్ పోల్‌పై నుండి పడి జీవచ్ఛవంల మారిన ట్రాన్స్ కోలో విధులు నిర్వర్తిస్తున్న అన్ మ్యాన్ పట్టణానికి చెందిన సాంబారి హరీష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, అందుకోసం తన వంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం రాత్రి సాంబారి హరీష్ ఇంటికి వెల్లిన ఆయన హరీష్ ను పరామర్శించి. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిని విద్యుత్ పోల్ ఎక్కించరాదని విధులు పూర్తయిన నిబంధనలకు విరుద్ధంగా పోల్ ఎక్కించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని ఆదుకోవాలని హరీష్ భార్యకు ఉద్యోగం ఇవ్వాలని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్సీతో మాట్లాడానని సిఎండి అరుణ్ కుమార్‌కు లెటర్ రాసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, బంగారుకాళ్ల కిషోర్, దారిసెట్టి రాజేష్, ఆకుల ప్రవీణ్, ద్యావనపెల్లి గణేష్, ద్యావనపెల్లి కార్తీక్ తదితరులు ఉన్నారు.

# కోనేరు శుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత

## - మున్సిపల్ కమిషనర్ మోహన్

**సూర్య మెట్‌పల్లి**




వంద సంవ త్సరాల చరిత్ర కలిగిన కోనేరు పట్టణంలో ఉండడం అదృష్టంగా భావించాలని. కోనేరు శుభ్రం గా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. బుధవారం స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛత హీసేవ 2025 కార్య క్రమంలో భాగంగా కోనేరులో మురికి నిండి ఉండడంతో తొలగించి కోనేరు చుట్టు పక్కలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు.దేవాలయానికి వచ్చే భక్తులు కోనేరులో పూలు, ఇతర వస్తువులు వేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్ రెడ్డి, మెప్మా టీఎంసీ సోమిడి శివకుమార్, జవాన్ ముజీబ్ పారిశుధ్య సిబ్బంది ఉన్నారు.

# సూర్య ప్రభ వాహనంపై దర్శనమిచ్చిన స్వామి వారు

**సూర్య కోరుట్ల రూరల్**



దసరా నవరాత్రులను పురస్కరించుకొని రెండవ రోజు ఐలాపూర్ గ్రామంలో అనంత పద్మాల వాస్యమి ఆలయం నుండి స్వామివారు సూర్య ప్రభ వాహనంపై పురవీధుల గుండా ఊరేగారు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ ఆసన్నమైందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అర్చకులు అనంత గిరిధర్, భక్తులు అధిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రఘంటాదేవి రూపంలో అమ్మవారు

**సూర్య ధర్మపురి**



దేవీ నవరాత్రోత్సవాలలో భాగంగా బుధవారం మూడవ రోజున అమ్మవారు చంద్రఘంటాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధర్మపురి పట్టణ కేంద్రంలోని నూతన తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో నవ దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ద్వాదశ దేవీ శరన్నవరాత్రోత్సవములలో వేద పండితులు కాసర్ల వంశీ కృష్ణ శర్మ, నారంభట్ల ప్రశాంత్ శర్మ, కసోజ్జుల బాలకృష్ణ శర్మచే చతుష్షష్టి పూజ, శ్రీ చక్రంకు కుంకుమార్చన, విశేష పూజ, నీరాజనం, మంత్రపుష్పం, నామ సంకీర్తన, దేవి భాగవత పురాణ ప్రవచనం, హారతి, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, నవ దుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి జాతీయ సేవా పథకం అనేది గొప్ప కార్యక్రమమని, విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక దృక్పథం, జాతీయ సమైక్యతను నెలకొల్పుతోందని అన్నారు. సమాజంలోని యువత యొక్క పాత్రను తెలియజేస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు.అదేవిధంగా ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ, పీ.జీ కళాశాలల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎం.డి అప్సర్, జె.రాకేష్ అధ్యాపక,అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పూలంగి మాత అలంకరణలో దుర్గాదేవి దర్శనం

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో పులంగి మాత అలంకరణలో దుర్గ దేవి 3వ రోజు బుదవారం అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పంము నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జయ దుర్గ సేవ సమితి సభ్యులు భక్తులు, భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

గురువారం 25 సెప్టెంబర్ 2025




## పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**- 28 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని అందుగులపల్లి దేవుని పల్లి గ్రామాల్లో బుధవారం 28 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజీలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసి వాటి నిర్మాణాలకు ఎమ్మెల్యే ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయర మణ రావు మాట్లాడుతూ అందుగులపల్లి రాజీవ్ రహదారి నుండి దేవునిపల్లి గ్రామాలను అనుసంధానం చేస్తూ రూ. 5 కోట్లు మంజూరు చేసి బి.టి రోడ్డు నిర్మించడం జరుగుతుందని అన్నా





రు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల బొనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్లు తెలిపారు. సంవత్సరన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుం దన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుం దన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అరె సంతోష్, సంధవేణి రాజేందర్, చింతపండు సంపత్, బొక్కల సంతోష్, అర్కుటి సంతోష్, రాజయ్య, గౌస్, సాగర్, లక్ష్మణ్, అశోక్, కార్యకర్తలు, అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలి

**- పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**- మంథని, రామగిరి మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, జేబీఎస్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూల్, గురుకుల పాఠశాల, రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, బేగం పేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని ఆసుపత్రి కు వచ్చే ఫీవర్ కేసులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సీజనల్ వ్యాధుల లక్షణాలు గల వారికి ల్యాబ్‌లో నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ఓపి సేవలను పెంచాలని, ఓపి సమయంలో వైద్యులు పూర్తి సమయం అందుబాటులో ఉండాలని అన్నారు. మంథని పట్టణ కేంద్రంలోని జెబిఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, బాలికల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, టైల్స్, అదనపు తరగతి గది నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. గురుకుల పాఠశాలలో డార్మెటరీ మరమ్మత్తు పనులు చేపట్టాలని, లైటింగ్ వ్యవస్థ ఇంప్రూవ్ చేయాలని అన్నారు. రామగిరి మం




డలం రత్నాపూర్ గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో డి.ఎం.ఎఫ్.టి 9 లక్షల రూపాయలతో చేపట్టిన మరమ్మత్తు పనులు ప్రారంభించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని అన్నారు. బేగంపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో డయాస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, మంథని ఏఈ పిఆర్ అనుదీప్, రామగిరి ఏఈపిఆర్ వరలక్ష్మి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య- సుల్తానాబాద్**

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో 96 మంది 96 లక్షల 11 వేల 136 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు ఆర్థికంగా ఒడిదుడుకులను ఎదుర్కొంటూనే అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు ఉచిత కరెంటు, రెండు లక్షల రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లపై బోనస్ వంటి ప్రజా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని



చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను గెలిపిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, తహసిల్దార్ రాకేష్ , మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, అజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు మండలంలోని పలు గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు రూ.49,05,684 విలువగల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్,గందు సంజీవ్,లోక జలపతి రెడ్డి,బండి స్వామి,ఈర్ల స్వామి,పొట్టాల శంకరయ్య, తహసిల్దార్ జక్కని స్వర్ణ,ఆర్ఐ భవానిప్రసాద్,లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యార్థిని

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు ఈ నెల 13న పెద్దపెల్లి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ పోటీలలో పట్టణానికి చెందిన గాయత్రి విద్యా నికేతన్ పాఠశాలకు చెందిన ఏ. సింధు సత్తా చాటి ఈనెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి ఎంపికైంది. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని బుధవారం గాయత్రి విద్యార్థి సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్, బి.మంజుల ఉన్నారు.

## పంటల నమోదుతోనే ధాన్యం కొనుగోలు

**సూర్య ఎలిగేడు**



రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలలో వేసిన పంటను సర్వేనెంబర్,సబ్ డివిజన్ వారీగా సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి దగ్గర నమోదు చేసుకోవాలని ఏవో ఉమాపతి సూచించారు. బుధవారం నర్సాపూర్‌లో వరి పంటలను పరిశీలించారు. కొన్ని గ్రామాలలో కొత్త పట్టాదారు పాస్ బుక్ లేకుండా ఉన్న భూములు,ప్రభుత్వ భూములు, ఇతర భూములలో పంట వేసినట్లయితే అట్టి రైతులు విధిగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర తమ పంట వివరాలను నమోదు చేసుకుంటేనే కొనుగోలు చేయడానికి సాధ్యమవుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గణేష్, రైతులు ఉన్నారు.

## 27న సామాజిక తనిఖీ నివేదిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పెద్దపల్లి మండలములోని 30 గ్రామ పంచాయతీల యందు చేపట్టిన పనులు వేతన చెల్లింపుల విషయములు 16వ విడత సామాజిక తనిఖీ జరిపిన నివేదిక సమావేశం మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు.

## మార్గం ఇలా... ప్రయాణం ఎలా...

**- ఆరెంద, మల్లారం రహదారి దుస్థితి**

**సూర్య, మంథని రూరల్**



మంథని మండలం ఆరెంద, మల్లారం గ్రామానికి వెళ్లే దారిపై గుంతలతో ప్రమాదం పొంచి ఉంది.చిన్నపాటి వర్షం కురిసినప్పుడల్లా నీరు నిలు స్తోంది. గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారముందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుంతలను తప్పించే క్రమంలో వాహనాలు ఎదురెదురుగా ఢీకొనే ప్రమాదం పొంచి ఉంది.

# జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటు

## - వ్యాధులు రాకుండా చూసుకోవడమే ఉత్తమం - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



రోగం వచ్చాక చికిత్స కన్నా రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ముందస్తు పరీక్షలు చేసుకోవడం ఉత్తమం అని జగిత్యాల జిల్లా కేంద్రంలో త్వరలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన జగిత్యాల మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఒమేగా సుశ్రుత హాస్పిటల్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఆపి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత మెగా క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి, క్యాన్సర్, స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం పరీక్షల సరళిని పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు రోజు వారి జీవన విధానం,వ్యాయామం,వాకింగ్ ద్వారా ఆరోగ్యన్నీ కాపాడవచ్చునీ,ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వారా క్యాన్సర్ రాకుండా ఉంటుందన్నారు.స్వస్ట్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమాన్నీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ,ప్రధానంగా మహిళలు ఆరోగ్యావంతంగా ఉంటేనే, సమాజం, కుటుంభం బాగుంటుందన్నారు.ప్రపంచ వ్యాప్తంగా పోలియో నివారణలో రోటరీ క్లబ్ క్రియాశీలక పాత్ర వహించిందని ప్రశంసించారు. జిల్లా కేంద్రంలో క్రిటికల్ కేర్ యూనిట్ త్వరలో ప్రారంభం కానుందని అన్నారు. 200 కోట్లతో 200 పడకల ఆసుపత్రికి త్వరలో భూమిపూజ చేయటం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాస్, సుశృత, ఒమేగా హాస్పిటల్ ఆంకలజీ సర్జన్ డా.రనదీప్ రెడ్డి, డా.దీప్తి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, రోటరీ క్లబ్ సభ్యులు కొత్త ప్రతాప్, రాజు, ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా.గీతిక, ఇంచార్జి సూపరింటెండెంట్ డా.సుమన్, డా. అర్చన, మాజీ కౌన్సిలర్లు కుసరి అనిల్, ముస్కు నారాయణ రెడ్డి, దుమాల రాజ్ కుమార్‌తో పాటు ఎల్ జీ రమేష్, వంశీ బాబు, ప్రవీణ్ రావు, శేఖర్, రహమాన్,వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వివేకానందలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫార్మేషన్ డే (56 వసంతాలు) ను పురస్కరించుకొని ఘనంగా వేడుకలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్ శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ సి.హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సమాజ సేవ పట్ల వ్యక్తిగత బాధ్యతను కలిగి ఉండాలని, తద్వారా నవభారత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేయాలని మరియు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని తద్వారానే సమాజాన్ని చైతన్య పరచవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు కళాశాల ఆవరణలో మొక్కలను నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేష్, నాంపల్లి శ్రీనివాస్ ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి. శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మైనారిటీల అభివృద్ధికి నిధుల మంజూరు పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంతంలోని మైనారిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ఇంచార్జి వి. ప్రణవ్ బాబు నిధులు మంజూరు చేయించడం పట్ల బుధవారం పలువురు మైనారిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్‌లో గల షాదీఖానా వద్ద ప్రణవ్ బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఏళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి అభివృద్ధి పనులకు ఇప్పుడు మోక్షం లభిస్తుందని, దానికి సహకరించిన ప్రణవ్ బాబు కు ప్రత్యేకంగా కృతజ్ఞతలని అన్నారు. 29 లక్షల నిధులను ఎస్.డి.ఎఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేపించిన జిల్లా మంత్రులకు, ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ సేవా భావాన్ని పెంపొందిస్తుంది

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థుల్లో జాతీయత భావము, సేవా భావాన్ని ఎన్ఎస్ఎస్ పెంపొందిస్తున్నది హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయ రావు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పథకాన్ని ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ అంటే ఎంత చేశామని కాదు...ఎంత మందికి ఉపయోగ పడ్డామనేది ముఖ్యం అని,విద్యార్థి దశ నుండే మీరు ఒకరినొకరు సహాయం చేసుకునే అలవాటు చేసుకోవాలని, సన్నిహితంగా ఉండాలని అన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుగుణ మాట్లాడుతూ నేటి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఎన్ఎస్ఎస్ తయారు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ప్రసాద్, తులసీ దాసు, వాసుదేవా రావు, విజేందర్ రెడ్డి, మల్లారెడ్డి, రేణుక, రామ్, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించరాదు

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, హుజురాబాద్**



దసరా సెలవుల్లో హుజురాబాద్ ప్రాంతంలోని ఏ విద్యాసంస్థ ప్రత్యేక తరగతులు నిర్వహించరాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... పదవ తరగతి చదివే విద్యార్థులకు స్పెషల్ క్లాస్సెస్ పేరుతో ప్రైవేట్ పాఠశాలలు నడపడానికి ప్రయత్నిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర పండుగ జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవులు ప్రకటిస్తే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మాత్రం విద్యార్థులను మానసికంగా వేదనకు గురి చేస్తున్నాయని అన్నారు. సెలవులలో ప్రైవేట్ పాఠశాలలు నడపకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రత్యేక పూజలు అందుకుంటున్న దుర్గాదేవి

**సూర్య, హుజురాబాద్**



దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో భక్త సమాజాల వారు ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలకు ప్రతి రోజు వేద పండితులు వేదమంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈనెల 22 నుండి ప్రారంభమైన దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో సుమారు 30 దుర్గాదేవి విగ్రహాలను భక్తులు ప్రతిష్టించారు. కాగా పట్టణంలోని శివాలయ సమీపంలో ఉన్న దుర్గాదేవి విగ్రహం వద్ద ప్రతి రోజు చండీ హోమం నిర్వహిస్తున్నారు. హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క మంటపంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాలు ప్రత్యేకతను సంతరించుకోవడంతో భక్తులు దుర్గాదేవిని దర్శించుకోవడానికి తరలివస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలో సుమారు 400 మంది భక్తులు దుర్గా దేవి మాలలను ధరించారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, సూపర్ బజార్ రోడ్డులో, విద్యానగర్‌లో, పద్మానగర్‌లో, గాంధీ నగర్‌లో, మామిండ్ల వాడలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాలలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, హోమాలు నిర్వహిస్తుండడంతో ఆ ప్రాంతమంతా భక్తి భావంతో నిండిపోయింది.



## ఆదర్శంగా నిలిచిన దంపతులు

**- దొరికిన బంగారం పోలీసులకు అందజేత**

**సూర్య, హుజురాబాద్**



తమకు దొరికిన 13 తులాల బంగారు ఆభరణాలను నిజాయితీగా హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌కు చెందిన సమ్మయ్య - నఫీజ దంపతులు పోలీసులకు అందజేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. వివరాలలోకి వెళితే... రంగాపూర్ గ్రామానికి చెందిన రెడ్డిబోయిన రమేష్ తన ద్విచక్ర వాహనంపై గత ఆదివారం కొప్పూరు గ్రామం నుండి హుజురాబాద్‌కు 13 తులాల బంగారు ఆభరణాలతో కూడిన ఒక బ్యాగు, సీతాఫలాలు కలిగిన ఒక బ్యాగు తో వస్తుండగా ఇప్పల నర్సింగాపూర్ వద్ద మార్గమధ్యంలో జారి పడిపోయింది. హుజురాబాద్‌కు వెళ్లిన తర్వాత తన బ్యాగు లేదన్న విషయం గుర్తించిన రమేష్ తిరిగి ఆ గ్రామానికి వచ్చి వెతకగా లభించలేదు. చివరికి మంగళవారం హుజురాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఇప్పల నర్సింగాపూర్ కు చెందిన సమ్మయ్య - నఫీజ దంపతులు తమకు దొరికిన బ్యాగులో విలువైన బంగారు ఆభరణాలు ఉండడంతో బుధవారం హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి టౌన్ సిఐ కరుణాకర్‌కు అందించారు. బంగారం పోగొట్టుకున్న రమేష్‌ను సిఐ కరుణాకర్ పిలిపించి ఆభరణాలను అందించారు. నిజాయితీగా బంగారు ఆభరణాలు పోలీసులకు అందించిన సమ్మయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఇలాంటి నిజాయితీ ఈ కాలంలో ఉండడం గొప్పనైన విషయమని వారిని అందరూ అభినందిస్తున్నారు.

## మోటార్ సైకిల్ ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**సూర్య, శంకరపట్నం**



మోటార్ సైకిల్ అదుపుతప్పి తలకు తీవ్ర గాయాలైన సంఘటన శంకరపట్నం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.... శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన దొంతుల శ్రీనివాస్ (27) తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు హాజరై కన్నాపూర్ నుండి మక్తకు తిరిగి వస్తుండగా కన్నాపూర్ స్కూల్ సమీపంలో మోటార్ సైకిల్ అదుపు తప్పడంతో తలకు తీవ్ర గాయం కాగా ఎడమ చేతి వేళ్లు విరిగాయి. రోడ్డుపై పడిపోయిన అతడిని స్థానికులు గమనించి 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స అందించి శ్రీనివాస్‌ను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం రోడ్డు భద్రతపై అవగాహన అవసరాన్ని తెలియజేస్తుందని స్థానికులు పేర్కొన్నారు.

## కనకదుర్గ దేవికి 108 భోగాలు,అన్నదాన కార్యక్రమం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని శ్రీ నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి అలాగే మండలంలోని మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన కనక దుర్గాదేవి అన్నపూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ అర్చకులు క్యాసనూరి మఠం జగదీశ్వర్ అమ్మవారికి నిత్య కుంకుమార్చన,పంచామృతాలతో అభిషేకం,అర్చన పూజ కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు 108 రకాల నైవేద్యాలను అమ్మవారికి నివేదించారు. మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండిని సన్మానించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య - మానకొండూర్**

చొక్కారావుపల్లి – ఖాజీపూర్ గ్రామాల మధ్య గల మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. బుధ వారం ఆయన పార్టీశ్రేణులతో కలిసి కరీంనగర్ లోని కేంద్ర మంత్రి నివాసానికి వెళ్లి బండి సంజయ్ కుమార్‌కు శాలువా కప్పి సన్మానించారు. నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ



వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు చేసిన కృషి శ్లాఘనీయమని బండిని కొనియాడారు. నిధుల మంజూరుతో ఏళ్ల నాటి వంతెన కల సాకారం కానున్నదని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరుతో ఆ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. అనంతరం కరీంనగర్ చైతన్యపురిలోని మహాశక్తి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బందారి రమేశ్,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ఆకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్‌పై దాడి శోచనీయం...

## - జమ్మికుంట మున్సిపల్ కమీషనర్

**సూర్య జమ్మికుంట**

మహబూబ్ నగర్ మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డిపై మాజీ ప్రజా ప్రతినిధి బూతులు తిడుతూ దాడి చేయడం శోచనీయమని, అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పక్షాన, కమీషనర్ అసోసేషన్ పక్షాన తీవ్రంగా ఖండించారు. బుధవారం దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడే ఒక అధికారిపై బూతులతో దాడి చేయడం సరైన పద్ధతి కాదని, అధికారితో ఎలా ప్రవర్తించాలో తెలియని వ్యక్తులపై తక్షణమే



ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ అధికారులపై, సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా చూడాలని, మహబూబ్ నగర్ కమీషనర్ పై దాడి చేసిన వ్యక్తిపై నాన్ బెలబుల్ కింద అరెస్ట్ చేయాలని ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసారు. పగలు అనక, రేయి అనక ప్రజల కోసం, పట్టణ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసే డిపార్ట్మెంట్ మున్సిపల్ మాత్రమేనని, ఇలాంటి దాడి చేసిన వ్యక్తిపై భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఈ పోరాటం ఆగదని, ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని, మునిసిపల్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డి వెంట జమ్మికుంట మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నామని, ఆయనకు జమ్మికుంట మునిసిపల్ పక్షాన సంఘీభావం తెలిపారు. దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏ.ఈ వికాస్, JAO రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, వార్డు ఆఫీసుర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర జూనియర్ కలశాలల విద్యా సంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య కరీంనగర్**

నగరంలోని శ్రీవెంకటేశ్వర జూనియర్ కాలేజీ విద్యా సంస్థల్లో సోమ వారం రోజున బతుకమ్మ సంబరాలు అంబరా



న్నంటయ్ ముందుగ కార్యక్రమాన్ని చైర్మన్ మహిపాల్ రెడ్డి, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి, జాన్సన్ గ్లోబల్ ప్రిన్సిపాల్ సింహాచలం హరికృష్ణ,కోర ఎ.ఎన్.సి. పాట శాలల ప్రిన్సిపాల్ వంగల సంతోష్ రెడ్డి అమ్మవారికి పూజ నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసారు. రంగు రంగుల రంగవల్లుల్లో రంగు రంగుల పువ్వుల బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థినులు ఉపాధ్యాయులు పాటశాల యాజమాన్యం విద్యార్థుల తల్లి తండ్రులతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భిన్నమైన బతుకమ్మ లను పేర్చి తెచ్చిన తల్లితండ్రులకీ ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మాట్లాడుతూ తెలంగాణాలో అతి పెద్ద పండుగ బతుకమ్మ అని రోజుకొక పేరుతో బతు కమ్మని తొమ్మిది రోజులు అభివర్ణిస్తారని ఈ నవరాత్రుల్లో బతుకమ్మని దుర్గా అమ్మవారిని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో కొలుస్తారని చివరగా అమ్మవారి ఆశీస్సులు అందరికి ఎల్లపుడు ఉండాలనీ కార్యక్రమాన్ని ముగించారు.

# ద్విచక్ర వాహనముల దొంగల అరెస్టు

**సూర్య కరీంనగర్**

గత కొంత కాలంగా కరీంనగర్ రూరల్, కరీంనగర్ ఒకటవ, రెండవ పోలీసు



స్టేషనలలో ద్విచక్ర వాహనములు సుమారు (13) దొంగించుకపోయిన ముగ్గురు మైనర్ దొంగలను కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు.బుధవారం దొంగిలించిన ద్విచక్ర వాహనం పై ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతుండగా బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద సిఐ తన సిబ్బందితో వారిని పట్టుకొని విచారించగా వారు 13 ద్విచక్ర వాహనాలు దొంగిలించుకొనిపోయి కొన్ని అమ్మినామని.. మరి కొన్ని ఇతర చోట్ల దాచిపెట్టినామని,అట్టి వాహనములను కొన్ని చల్మెడ ఆసుపత్రి వద్ద మరికొన్ని కరీంచగల్‌లోని ప్రభుత్వ అసుపత్రి వద్ద, అపోలో ఆసుపత్రి వద్ద దొంగిలించినామని వారు చేసిన మొత్తం నేరాలను ఒప్పుకొన్నారు. వెంటనే వారు దొంగిలించిన 13 వాహనములను స్వాధీనం చేసుకోనైనది.అట్టి ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారిని ముందుగా జిల్లా పోజిషనర్ ముందు హాజరు పరచి, తర్వాత రిమాండు నిమిత్తం కోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచమని రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ద్విచక్ర వాహనముల దొంగలను పట్టుకొన్న కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ఐలు లక్ష్మారెడ్డి, నరేష్‌లను,సిబ్బంది ASI అమ్జద్,పిసిలు అఫ్జల్,సల్మాన్‌లను,హెూంగార్డు రాజేందర్‌లను కరీంనగర్ సి.పి.గౌస్ ఆలం, కరీంనగర్ రూరల్ ఎ.సి.పి. విజయ్ కూమార్ అభినందించినారు.

# ఘనంగా నాగార్జున డైరీలో బతుకమ్మ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణ శివారులోని నాగార్జున డైరీ ఆవరణలో బుధవారం డైరీ యాజమాన్యం, సిబ్బందిలు కలిసి బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు సతీమణి పుల్లూరి అహల్య డైరీకి చెందిన మహిళా సిబ్బంది కలిసి అందమైన బతుకమ్మలను పేర్చి ఘనంగా బతుకమ్మ ఆటలు ఆడారు. ప్రతిరోజు డైరీ కార్యకలాపాలతో బిజీగా ఉండే మహిళా సిబ్బంది బుధవారం బతుకమ్మలు ఆడుతూ నృత్యాలు చేస్తూ సంతోషంగా గడిపారు. ఈ కార్య



క్రమంలో డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు, డైరెక్టర్ శృతి, గణేష్ రావు, సిఈఓ కృష్ణ ప్రసాద్, ఏజిఎం ఆకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.నిర్మల ఆధ్వర్యంలో ఘనంగా 56వ




ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్-ఎ.నిర్మల కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు సేవాభావం పెంపొందించు కోవాలని, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, మంచి నడవడిక, క్రమశిక్షణతో కూడిన విలువలు అలవడుతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి, వారికి మార్గనిర్దేశం చేస్తూ విద్యార్థులు చదువుతో పాటు సంఘసేవ అలవర్చుకోవాలని, దీనివల్ల నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, తద్వారా దేశ సేవలో భాగస్వాములు కావాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రతి విద్యార్థి సామాజిక స్పృహ కలిగి అంటరాని తనం, అస్పృశ్యత, బాల్యవివాహాలు వంటి సామాజిక రుగ్మతలను అరికట్టడానికి, సమసమాజ నిర్మాణ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

నగరంలోని స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను



ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జాతీయ ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత రవి యాదవ్ తన పాటలతో మాటలతో విద్యార్థులను ఉత్తేజ పరచడం జరిగినది. ఇన్చార్జి ప్రిన్సిపాల్ పద్మ మేడం ఎన్ఎస్ఎస్ యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు సమాజానికి, దేశానికి సేవ చేసే విధంగా ఎదగాలని సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రవీందర్ రెడ్డి,సంపత్,అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌమారీ అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ మండలం నగునూర్‌లోని పరివార సమేత శ్రీదుర్గాభవానీ ఆలయంలో దుర్గాభవానీ శరన్నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రులలో మూడవ రోజైన బుధవారం దుర్గాభవానీ అమ్మవారు కౌమారీ అలంకరణలో నెమలి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు పవనకృష్ణ శర్మ అమ్మవారికి ప్రత్యేక హారతులిచ్చి పూజలు నిర్వహించారు.



చతుషష్ట్యుపచార పూజ, చండీహోమం కన్యాసువాసినీ పూజలు జరిగాయి, భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీరేసారే పెట్టి ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. చండీహోమం నిర్వహించి అమ్మవారికి గంగా హారతులిచ్చారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు బతుకమ్మ ఆటలు ఆడారు, ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, అన్నప్రసాద ట్రస్టు బాధ్యులు రాచమల్ల ప్రసాద్,పల్లెర్ల శ్రీనివాస్,తొడుపునూరి వేణుగోపాల్, చీకటిమల్ల అశోక్‌కుమార్, పడకంటి వినోద్, అంజనేయులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కారు దగ్ధం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విద్యా నగర్ లోని మల్లికార్జున సూపర్ మార్కెట్ యజమాని కొమురవెల్లి సంతోష్‌కు చెందిన శాంత్రో కారు బుధవారం ప్రమాదవశాత్తు దగ్ధం అయింది. వివరాలలోకి వెళితే... సంతోష్ తన శాంత్రో కారును మంగళ వారం సర్వీసింగ్ ఇచ్చి



బుధవారం ఉదయం కారును స్టార్ట్ చేయగానే ఇంజన్ నుండి పొగలు... ఆ తర్వాత మంటలు వచ్చాయి. మంటలను ఆర్పడానికి ప్రయత్నించిన సాధ్యం కాకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వారు మంటలను ఆర్పడానికి తీవ్రంగా కృషి చేశారు. కాగా ఈ సంఘటనలో కారు పూర్తిగా దగ్ధమైంది. కారు దగ్ధం జరిగినప్పటికి ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# చేనేత కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ:2**

చేనేత పారిశ్రామిక సహకార అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో చేనేత పారిశ్రామిక సహకార సంఘం ఉత్పత్తి, వినియోగదారుల సంఘం లిమిటెడ్ 78 వార్షిక 93 వ సర్వసబ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. నేత కార్మికులకు గడిచిన పదేళ్ల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ



చేసమని అన్నారు. నేతన్న చేయూత, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలు జమ చేస్తున్నామని అన్నారు.వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,500 మెట్రిక్ టన్నుల నూలు దారం వంద సొసైటీలకు అందించామని అన్నారు.వస్త్ర పరిశ్రమలో ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ, ఐఐహెచ్‌టి ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతుల మాదిరిగానే ఆనేత కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న భీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకంలో నమో దు కాబడిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించబ డుతుందని తెలిపారు.జిల్లా పరిధిలో చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం ద్వారా ఇప్పటివరకు 15.62 లక్షల మంది చేయడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగలకు భద్రత ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.

## - జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ

**సూర్య జగిత్యాల**

జిల్లా ఎస్పి అశోక్ కుమార్ జగిత్యాల పట్టణ, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తిం చాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో



ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని అన్నారు. మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని అన్నారు. ఎస్పీ వెంట సీ.ఐ కరుణాకర్ ఎస్.ఐ లు కుమారస్వామి ,మల్లేష్ ,రవి కిరణ్ ,సుప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ వందల ఏళ్ల నాటి సాంప్రదాయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బతుకమ్మ సంబురాలు నగరంలోని మహాత్మా జ్యోతిబా మైదానంలో బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి.ఈ సంబరాలకు మహిళ ాభివృద్ధి, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వందల ఏళ్ల నాటి ఆచార, సాంప్రదాయమని, ఈ పండగ మరో వెయ్యేండ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మహిళలంతా ఐక్యంగా, సంతోషంగా ఉండాల న్నారు. మహిళలకు ఆర్థికంగా, రాజకీయంగా తోడ్పాటు అందించేందుకు తమ ప్రభుత్వం నిరం తరం కృషి చేస్తుందని, ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. కోటి మందిని కోటీశ్వరులను చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పం దిశగా ముందుకు వెళు తున్నామని తెలి పారు. ట్రాన్స్ జెండర్లకు కూడా ప్రభుత్వం ప్రాధా న్యత నిస్తోందని అన్నారు. వారు సమాజంలో భాగ





మని, వారిని గౌరవించాలని సూచించారు. ఇప్ప టికే హైదరాబాదులో 40 మంది ట్రాన్స్ జెండ ర్లకు ట్రాఫిక్‌లో ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆచార సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్రం లోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ఆకాంక్షతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. గ్రామీణ, పట్టణాల్లో బతుకమ్మ పండుగను వైభవంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులో టూరిజం అభివృద్ధి ఘననీయంగా చేస్తామని తెలిపారు.అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, మహిళా కమిషన్ రాష్ట్ర చైర్పర్సన్ నేరెళ్ల శారద, తెలంగాణ ఉమెన్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి, మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మ న్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బతుకమ్మ సంబ రాల్లో పాలుపంచుకున్నారు. మహిళలతో బతు కమ్మ ఆడి పాడారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటే శ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్ రమేష్ బాబు పాల్గొన్నారు. అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, డి ఆర్ డి ఏ సభ్యులు, మహిళా పోలీసులు, అధికారులు ఉద్యోగులు సిబ్బంది ఈ ఉత్సవాల్లో పాలు పంచుకున్నారు.



# శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు

**సూర్య కరీంనగర్**



శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహాశక్తి దేవాలయంలో మూడవ రోజు బుధవారం, శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో, శాకాంబరి అలంకరణలో శ్రీ మహాదుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారు, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు.

# కరీంనగర్ టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్



**సూర్య కరీంనగర్**

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ సందర్శించారు. కార్యాలయంలో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలిక లను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నందున, వాటి బారిన పడకుండా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకో వడం, వంటి వాటిని గుర్తించి తగిన కేసులు నమోదు చేసి, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు వన్ టౌన్ రామ్ చందర్ రావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి , త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ఉమెన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శిశుగృహ శిశువుల దత్తత

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 6 నెలలు వయస్సున్న ఇద్దరు మగ శిశువులను విశాఖపట్నం, మేడ్చల్ మల్కాజ్గిరి చెందిన ఇద్దరు పిల్లలు లేని దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డి. సి. పి. ఓ పర్వీన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, ఎల్ సి పి ఓ రాజు, రాజ్ కుమార్, సాదినేని రమేష్ పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుల పంపిణీ

**సూర్య, వేములవాడ**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 39 మంది లబ్ధిదారులకు 13 లక్షల 21 వేల విలువ గల,అర్బన్ మండల పరిధిలో 04 లక్షల విలువ గల 18 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక



ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహి ళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు తరలిరావాలి

### - బీజేపీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



ఆర్ఎస్ఎస్ శత సంవత్సర ఉత్సవ విజయదశమి వేడుకలు విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ పిలుపు నిచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందు బంధువు రేపు గురువారం త్రినేత్ర ఫంక్షన్ హాల్లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై, శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆయన మాట్లాడుతూ బిజెపి పట్టణంలో ఎదగడాన్ని ఓర్చుకొని మూరు?లుఫ్లెక్సీ రాజకీయాలు చేస్తున్నా రన్నారు. మోడీ పుట్టినరోజున ప్రతాప రామకృష్ణ బ్యానర్‌ను చించడం చేతగాని అసమర్ధత చర్యగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి హన్మండ్ల, బిల్లా కృష్ణ హరి, మహంకాళి శ్రీను, మామిండ్ల లక్ష్మీరాజ్యం, జవ్వాజి శేఖర్, మెరుగు లక్ష్మణ్, వాసం మల్లేశం, గుంటి కనకయ్య, అన్నం నరసయ్య, నేరెళ్ల సాయి, గుడిసె మనోజ్, రేగుల శ్రీకాంత్, జడల నరసయ్య, లాల శేఖర్, సిరివేరి బాబు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### - నిమ్మపల్లి గ్రామంలో 52 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్యకోనరావుపేట**



పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం నిమ్మపల్లి గ్రామంలో రూ.18.31 లక్షల విలువైన 52 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే ఇళ్ల నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని, గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించలేదని విమర్శించారు. రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని గుర్తు చేశారు. రైతు భరోసా కింద 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లు, రైతు బీమా కోసం 3 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు వరమని పేర్కొన్నారు, ఇప్పటి వరకు 20 కోట్లకు పైగా లబ్ధిదారులకు సహాయం అందించామన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో 400 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చేస్తే, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 800 కోట్లకు పైగా మంజూరు చేసినట్టు తెలిపారు.పేదలకు ఇందిరమ్మ ఇల్లు లభించడంతో లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్,మాజీ జడ్పీటిసి గొట్టే రుక్మిణి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు నాగరాజు, నాగభూషణం,అజీమ్ పాషా,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,దేవరకొండ నర్సింహాచారి, బొర్ర రవీందర్,పేంతల శ్రీనివాస్,అవదూత శ్రీధర్,మానుక సత్యం,బండి ప్రభాకర్, పాకాల కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలి

**సూర్య, సారంగాపూర్**



గర్భిణీ స్త్రీలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలనీ సూపర్వైజర్ లత అన్నారు.మంగళ వారం మండలంలోని రేచపల్లి గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమంలో భాగంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలను ప్రదర్శన చేసి తల్లులకు అందులో ఉన్నటువంటి పోషక విలువల గురించి వివరించారు. గర్భిణీలు పోషక విలువలు గల ఆహార పదార్థాలు తీసుకొన్నట్లయితే రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని, ఆరోగ్యవంతమైన శిశు వులను జన్మనిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు,అంగన్వాడీ టీచర్స్ సుజాత, మణి, ప్రేమలత,భూమక్క ,తల్లులు పిల్లలు పాల్గొన్నారు



## శ్రీ అభయాంజనేయ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య సిరిసిల్ల టౌన్**


సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ శ్రీ అభయాంజనేయ దేవాలయ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రోజున అభయాం జనేయ దేవాలయ కమిటీ సభ్యుల సమావేశంలో ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా చీరాల ప్రసాద్‌ను ఎన్నుకు న్నారు.ఉపాధ్యక్షులుగా మాదిరెడ్డి అంజనాదేవి,దూస ఈశ్వరి,గాజుల శ్రీని వాస్,గంద్ర పృథ్వీధర్ రావు,పయావుల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పుప్పాల ముకుందెష్, కోశాధికారి మామిడాల శ్రీధర్,సహాయ కార్యదర్శి లింగంపల్లి సతీష్ కుమార్,దూస ప్రభాకర్,గోనె రాజేష్,చకినాల లలిత, జిందం కావ్య,సాంస్కృతిక కార్యదర్శులు తోట మంజుల,గడ్డం దేవయ్య,బైరి శ్రీనివాస్,ప్రచార కార్యదర్శిలు చింతకింది శ్యామ్ కుమార్,రాయుళ్ల వేణు,ఎలిగేటి లలిత,ముఖ్య సలహాదారులు జిందం చక్రపాణి,బొల్లి రామ్మోహన్, మామిడాల కృష్ణ, వెల్ముల తిరుపతిరెడ్డి,చిట్నేని శ్రీనివాసరావు,జిందం దేవదాస్,పులి బాబు,గోశిక శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు దూస భూమయ్య, వడ్డేపల్లి రమేష్ లను ఎన్నుకున్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన తూరక కాశ నాయకులు

### - తురక కాశలను ఆదుకోండి - రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్

### - మంత్రికి వినతి

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



తెలంగాణ తురక కాశ రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ బుధవారం హైదరాబాద్ సచివాలయంలో పశు సంవర్ధక, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కలిసి రాష్ట్ర వ్యాప్తంగా తురక కాశలు కడు పేదరికంలో నివసిస్తున్నారని, తురక కాశలకై ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి తురక కాశల ఆర్థికంగా ఆదుకొని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మౌలాన, భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం భాయ్, భువనగిరి జిల్లా కార్యదర్శి యాకుబ్, పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సూర్య, శంకరపట్నం**



తెలంగాణ బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను బుధవారం టీఎంపీఎస్ కరీంనగర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (టీఎంపీఎస్) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్ తెలిపారు. టీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కూన మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ మంత్రి క్వార్టర్స్‌లో ఈ సమావేశం జరిగిందని, ఈ భేటీలో ముదిరాజుల సమస్యలు, కార్యక లాపాలపై చర్చించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్, చొప్పదండి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పురం రాజేశం, రామడుగు మాజీ ఎంపీపీ మామిడి తిరుపతి, కొండపలకల మాజీ ఎంపిటిసి గట్టు శ్రీధర్, దేవంపల్లి బోయిని వెంకటేశ్, కరీంనగర్ ముదిరాజ్ సంఘం హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు నిమ్మల కిషన్, టీఎంపీఎస్ జిల్లా అధికార ప్రతినిధులు మౌటం సంపత్ ముదిరాజ్, పిల్లి రవి ముదిరాజ్, వన్నారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పప్పు సమ్మయ్య, రామచంద్రపురం కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జడగల రాజయ్య, తాళ్ల శేఖర్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతికి యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధం

### - సొసైటీ కార్యదర్శి వెంకటాచారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థుల అభ్యున్నతికి యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వెంకటాచారి అన్నారు. నూతనం గా ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి వెంకటాచారి 8వ కాలనీ లోని సీబీఎస్ఈ సింగరేణి పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను పరిశీలించారు. అన్ని సింగరేణి పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధం గా ఉంటుందని, కావున విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చాలని, విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని, ఇందుకుగాను ఉపాధ్యా యులు ఎప్పటికప్పుడు నూతన పద్ధతులను అవలంభిస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో నూతన బోర్ మోటారు ఏర్పాటు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 23 వార్డులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సహకారంతో ఏర్పాటుచేసిన బోరు మోటర్ ను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ప్రారంభించారు.సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట 23వ వార్డులో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి ఎంపీ నిధులు లక్ష రూపాయలతో ఏర్పాటు చేసిన బోరు మోటర్ ను బుధవారం రోజున రెడ్డబోయిన గోపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సంవత్సర కాలంగా ఈ ప్రాంత ప్రజలు నీటితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయమై బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బోరు మోటర్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా నీటి తీవ్రత ఎక్కడ ఉన్న బండి సంజయ్ సహ కారంతో తీరుస్తామని తెలిపారు.నివారణకు కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు విడుదల చేసిందని త్వరలోనే అట్టి పనులు ప్రారంభం జరుగు తాయని గోపి తెలి పారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు దుమాల శ్రీకాంత్,బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల వైశాలి సురేష్ పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**సూర్య మల్లాపూర్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ ముందస్తు వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ ఆద్వర్యంలో బుధవారం ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

### - కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపిన టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా శాఖ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50% రాయితీ కల్పించాలని TUWJ(IJU) జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెండు మాసాల క్రితం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ బుధవారం పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50% రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా శాఖ అధ్యక్షులు మల్లవరుపుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్, నిజనిర్ధారణ కమిటీ జిల్లా కన్వీనర్ పోతరాజు సమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎండి గౌస్ పాషా, రవి కిరణ్ తదితరులు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వంశీ దయానంద్ మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు 50% రాయితీ కల్పించే విధంగా జిల్లా కలెక్టర్ తో పాటు, డీఈవో ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. ఈ విషయమై జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల యజమానులు, ట్రస్మా ప్రతినిధులు తమ పట్ల మానవత దృక్పథంతో సానుకూలంగా వ్యవహరించి జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ కల్పించాలని కోరారు.



## రామాజీపేట్ దుర్గా సన్నిధిలో కుంకుమ పూజ,పల్లకి సేవ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలు నవ దుర్గ సేవ సమితి, శ్రీ దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో ఘనంగా జరుగుతున్నాయి.ఇట్టి వేడుకల్లో భాగంగా నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత పల్లకి సేవ కన్నుల పండుగగా జరిగింది.దీక్ష స్వాముల భగవన్నామ స్మరణ మధ్య గ్రామ పుర వీధుల గుండా పల్లకి సేవ కన్నుల పండుగగా జరిగింది.మహిళా భక్తులు మంగళ హారతులతో అమ్మవారికి స్వాగతం పలుకుతు ఊరేగింపులో పాల్గొన్నారు.అలాగే శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ వేదమంత్రాలతో మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు దేవి నామస్మరణతో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నవదుర్గ సేవాసమితి,శ్రీ దుర్గ సేవ సమితి కమిటీ సభ్యులు,వివిధ పార్టీల గ్రామ,మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ నవత మామ కట్కూరి మల్లయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అయన వెంట పోతారం సింగల్ విండో చైర్మన్ ఐలేని సాగర్ రావు బెజ్జంకి దుర్గయ్య అజయ్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న దేవస్థానంకు రూ. లక్ష విరాళం

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు కొత్తపెల్లి సత్యనారాయణ రూ. 1,00,116 విరాళంగా అందించారు. జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన సత్యనారాయణ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయానికి అందజేశారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్

**సూర్య, గొల్లపల్లి**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో నిర్వహించే దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ , వైస్ చైర్మన్ రాజి రెడ్డి , రాఘవపట్నం గ్రామం అమ్మ భవాని సేవాసమితి అధ్యక్షులు సిరవేణి రవి ,ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీకాంత్ , భవాని స్వాములు కాసారపు ప్రవీణ్ , బుర్ర రాజశేఖర్ ,బుర్ర అనిల్, రమణారెడ్డి,వేణుగోపాల్, కృష్ణ, కొలకానీ జలంధర్, బోయపోతు రాజేషం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

**సూర్య మల్యాల**



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి శక్తి అభియాన్ కార్యక్రమం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఇందులో బాగంగా పోషకహార స్టాల్ తక్కువ బరువు ఉన్న పిల్లలకి మెడికల్ అసెస్మెంట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి నరేష్ సిడిపిఓ వీరలక్ష్మి అరవింద, సూపర్వైజర్లు పవిత్ర, శారద, స్వప్న, గౌతమి,అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లులు చిన్నారులు తదితరులుపాల్గొన్నారు

## రాజన్న ఆలయ గోశాలకు వీధి దీపాల విరాళం

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్ సరూర్నగర్కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ (సుమన్ శర్మ) బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవికి అందజేశారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

## ఓసీపీ-1 లోని చండీ యాగంలో జీఎం దంపతుల ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని అమ్మవారి దేవాలయంలో చండియాగం /హోమం ఆర్జీ-3 జీఎం దంపతులు నరేంద్ర అలివేణి-సుధాకర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. హోమం లో జిఎం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ రావుల పాపయ్య దంపతులు, ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు గడ్డం తిరుపతి దంపతులతో పాటు ఇతర పెద్దలు పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీకి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కి సెక్రటరీ గా నూతనంగా నియమితులైన ఏజీఎం ఎస్.వెంకటాచారి ని ఆర్జీ-2 ఏరియా అధికారులు సన్మానించారు. సెక్రెటరీ గా నియమితులైన తరువాత మొదటిసారిగా ఆర్జీ-2 ఏరియా పర్యటనకి రాగా ఆయనకు ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య స్వాగతం పలికారు. ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్జీ-2 ఏరియా లోని సింగరేణి కాలరీస్ హై స్కూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుజన్ మెహరా, డిజిఎం(ఈ%డ%యం) రాంరెడ్డి, డిజిఎం(ఐఈడీ)మురళీ క్రిష్ణ, ఎస్టేట్స్ అధికారి సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సర్వే అధికారి బందోపాధ్యాయ్, డివైపిఎం వేణు గోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, సివిల్ ఎస్ఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పూలనే దైవంగా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ

### - జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

**సూర్య, వేములవాడ**



వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవాదులు జ్యూడిషల్ సిబ్బందితో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కర్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యూడిషల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తును వినియోగించుకోవాలి

**సూర్య చందుర్తి**



సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని టీజీ రెడ్ కో మేనేజర్ మునీందర్ రెడ్డి అన్నారు.చందుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోలార్ విద్యుత్ పై అధికారులు అవగాహన బుధవారం కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీ రెడ్ కో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మిలక్ష్మీకాంతరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే

### - దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.



# స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలం

**- అభ్యర్థుల ఎంపిక బాధ్యత కార్యకర్తలకే ఇవ్వాలి -మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య సారంగాపూర్**

రాబోయే రోజు ల్లో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఫలితా లు వస్తాయా కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఆరంభం కావడంతోని గ్రామీణ ప్రాంతం రాజకీయ వాతావరణం ఒక విధంగా వేడెక్కుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడి సుమారు 20 మాసాలు గడుస్తుందనీ,20 మాసాలలో ఏ రాజకీ య పార్టీ కూడా ఇన్ని కార్యక్రమాలు అమలు చేసిన ఉదంతం లేదన్నారు.మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా,మహిళ లకు ఉచిత రవాణా,200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎవరు ఊహించలేదు అన్నారు.మహిళలు ఆడబిడ్డలు ఈరోజు ఆర్టీసీ బస్సును సొంత వాహనంగా ఉచిత రవాణా సౌకర్యం వినియోగించుకుంటున్నారన్నారు.ఎక్స్ ప్రెస్ బస్సులలో కూడా ఉచిత రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు.2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే సాధ్యమైన అనుకున్న ఉచిత విద్యుత్ రైతాంగానికి అందజే సినా ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు.మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన తదుపరి గృహ వినియోగదారులకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కూడా దేశంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు.జాతీయ స్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పన అనేది రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన బాధ్యతగా బావిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కనీస మద్దతు ధర కల్పన అమలుతో పాటుగా



అదనంగా 500 రూపాయల ప్రోత్సాహం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.దేశంలో ఎక్కడ లేదు కేవలం రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాలకు 500 రూపాయల బోనస్ కల్పిస్తు న్నారు.ఖరీఫ్ ప్రోక్యూర్మెంట్ సీజన్ లో సన్న రకాల ధాన్యం సేకరణకు ప్రత్యేకంగా ప్రత్యేక సెంటర్ పెడతాం అని సివిల్ సప్లయ్ కమిషనర్ ప్రకటన చేయడం జరిగిందన్నారు.రేషన్ కార్డ్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రేషన్ కార్డ్ అంటే ఎలా ఉంటాయి అనే విధంగా ఉండేదనీ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి అర్హతకు అనుగుణంగా అందరికీ రేషన్ కార్డు జారీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తోని రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేపట్ట డం జరిగిందన్నారు.గృహ నిర్మాణాల అమలు గత 10 సంవత్సరాలు కనుమరుగు అయిం దనీ,ఎన్నికల సమయంలో ఆదరాబాదరగా 3 లక్షల అంచనా వ్యయంతోని మంజూరి పత్రాలు ఇచ్చారు ఎక్కడ ఒక ఇల్లు కట్టిన దాఖా లేవు ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్రంలో 4 లక్షల ఇండ్లు 5 లక్షల అంచనా వ్యయంతోని నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు తోడు ప్రకృతి కూడా సహకరిస్తుందన్నారు. ఎస్సారెస్పీలో ఏ వరకు నీరు చేరుకుంటుంది రబి పరిస్థితి ఏంటి అని అందరికీ ఆందోళన ఉండే,గత నెల రోజుల నుండి ఎస్సారెస్పీ ఆగస్టు మాసం అంతా ఓవర్ ఫ్లో అవుతుంది ఇప్పుడు కూడా 39 గేట్లు ఎత్తి,నీటిని కిందికి వదలుతున్నారన్నారు.ప్రభుత్వానికి ప్రకృతి కూడా సహకరిస్తుందిస్థానిక సంస్థల ఎన్నికల నిర్వహ ణకు రిజర్వేషన్ ప్రక్రియ చేపడుతున్న పరిస్థితులు గమనిస్తున్నాం,రాజకీయ ఒత్తిళ్లకు లొంగి రిజర్వేషన్లు తారుమారు చేస్తున్నారు భావన జనం లో గతంలో వచ్చిందనీ,ఇప్పుడు అటువంటి అపోహలు ఏవి లేకుండా రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా ప్రజానీకానికి ఒక విశ్వాసం కలిగించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ ఎంపి క ప్రక్రియ కార్యకర్తలకు అప్పగించాలని అన్నా రు.అభ్యర్థుల గెలుపు బాధ్యత కార్యకరలకు అప్పగించినట్టు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా కార్యకర్తలకే అప్పగించాలి ఈ సందర్భంగా అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారు 80% పది సంవత్సరాలు ప్రభుత్వ ఏర్పాటుకు పని చేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత అని తెలిపారు.అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కు అప్పగించాలని అన్నారు గతంలో సత్యనారా యణ రావు ప్రెసిడెంట్ ఉండగా ఈ సెలెక్ట్ ఎలెక్ట్ విధానాన్ని అమలుపరిచారు అదే విధంగా ఇప్పుడు కూడా కాంగ్రెస్ కార్యకర్తలకు అభ్యర్థిని ఎంచుకునే అవకాశం కల్పించాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి,నాయకులు అజ్మీరా గోపి, గంగాధర్,సత్యనారాయణ రెడ్డి,మొండయ్య, బెతి పూర్ణచందర్ రెడ్డి,బేర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల నేతాజీ డిగ్రీ కళాశాలలో ఫ్రెష ర్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు ఆహూతులను అలరించాయి. సిరిసిల్ల పట్టణంలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్లో విద్యార్థిని విద్యార్థులతో అధ్యాపక బృందం సహకారంతో క్లాసికల్,ఫోక్ సాంగ్స్ తో నృత్యాలు చేస్తు ఫ్రెషర్స్ దే వేడుకలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులలో ఉన్నటువంటి కలలను బయటకు తీయడానికి ఫెస్ట్ టు బెస్ట్-పెయింటింగ్ మొదలైనవి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీధరావు మాట్లాడుతూ నేతాజీ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని కోరారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని దానికనుగుణంగా కళాశాల యాజమాన్యం ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించి బయటకు పంపించడం జరుగు తుందని తెలిపారు.అనంతరం ఈవెంట్స్ లలో అద్భుతమైన కలలు ప్రదర్శి ంచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలు అందించారు.ఈ కార్యక్రమ ంలో కళాశాల డైరెక్టర్ జూపల్లి పద్మాదేవి, కరస్పాండెంట్ నాయిని జగన్ మోహన్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్,అధ్యాపక బృందం, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నరు.

## ఉత్సాహంగా ఫ్రెండ్స్ కిట్టి పార్టీ బతుకమ్మ సంబరాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



బతుకమ్మ సంబరాలు జగిత్యాలలో ఘనంగా జరుగుతున్నాయి. జగిత్యాల పట్టణం లోని విద్యానగర్ ఫ్రెండ్స్ కిట్టి పార్టీ మహిళా సభ్యుల ఆధ్వర్యంలో నాల్గవ రోజు బతుకమ్మ సంబరాలు వైభవంగా ఉత్సాహంగా సాగాయి. కిట్టి పార్టీ సభ్యులు బతుకమ్మ పాటలతో బతుకమ్మ ను కొలుస్తూ సంబరంగా జరుపుకొన్నారు. ఇందులో ఫ్రెండ్స్ కిట్టి పార్టీ సభ్యులు హరిప్రియ, అనిత, సాహితీ, శైలజ, మౌనిక, సరిత, మాధవి, లావణ్య, శ్రీలత, సింధు, జలజ, సౌమ్య, సంగీత, లహరిక, సాధనతో పాటు పలువురు ఉన్నారు.

## కరీంనగర్ పోలీస్ సిబ్బంది పెండింగ్ బిల్లుల కోసం విన్నపం

**- పండుగకు ముందే బకాయిలు చెల్లించాలని మంత్రికి విజ్ఞప్తి**

**సూర్య కరీంనగర్**



రాష్ట్రంలో ఇతర ప్రభుత్వ శాఖలకు 2018 పే రివిజన్ కమిషన్ (PRC) బకాయిలు చెల్లించినప్పటికీ, కరీంనగర్ పోలీస్ డిపార్ట్మెంట్ సిబ్బందికి మాత్రం ఇంతవరకు పెండింగ్ బిల్లులు అందలేదని కరీంనగర్ జిల్లా పోలీస్ సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి ఒక వినతి పత్రం సమర్పించింది.జనవరి 2024 నుండి రావలసిన సరెండర్స్, అడిషనల్ సరెండర్స్.6 నెలల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (GPF) బకాయిలు.2018 PRC బకాయిలు, ఇతర జిల్లాలకు ఇప్పటికే చెల్లించినప్పటికీ కరీంనగర్కు పెండింగ్లో ఉన్నాయి. 2023 నుండి ట్రావెలింగ్ అలవెన్స్ (TA) బకాయిలు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ఈ వినతి పత్రంలో ప్రస్తావించారు. కొత్త అకాడమిక్ సంవత్సరం ప్రారంభం కావడంతో తమ పిల్లల ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని, దసరా పండుగకు ముందే పెండింగ్ బిల్లులను మంజూరు చేసి తమ కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకునేలా చూడాలని మంత్రిని కోరారు.రానున్న దసరా పండుగ నేపథ్యంలో, ఒక తల్లిగా తమ బాధలను అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బకాయిలు వెంటనే మంజూరు చేయాలని పోలీస్ సంఘం కోరింది.

## నేడు ఎన్టీపీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఎన్టీపీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు గురువారం జరుగనుండడంతో బుధవారం అధికారులు ఎన్నికల మాక్ డ్రిల్ నిర్వహించారు. ఓటింగ్ ఉదయం 6:00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 3:30 గంటలకు ముగుస్తుందని అధికారులు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఐఎన్ టీయుసి, బిఎంఎస్, సిఐటియు యూనియన్లు మాత్రమే పోటీ చేస్తున్నాయి. మూడు ప్రధాన సంఘాలు పోటీలో ఉండటంతో ఈ ఎన్నికలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. మొత్తం వర్క్ మెన్ ఓట్లు 212.

## సైనిక గ్రూప్ జిల్లా ఇంచార్జ్ కి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన పంచతి బాలరాజు సైనిక గ్రూప్ జిల్లా ఇంచార్జిగా వ్యవ హరిస్తున్నారు.కాగా తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో బాలరాజు చోటు సాధించారు.జిల్లాలో యువతకి డ్రగ్స్ అవగాహన సదస్సులు కల్పిస్తూ,ఎవరైతే నిరుపేద కుటుంబం నుండి స్టేట్,సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్ వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని,ఉచిత బుక్స్,షూస్,ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తున్నందుకు,వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు.

## సంఘ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి

**- చేనేత సంఘ 84వ మహాసభ**

**సూర్య హుజురాబాద్**



హుజురాబాద్ చేనేత సహకార సంఘ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని జిల్లా చేనేత జౌళి శాఖ అభివృద్ధి అధికారి ఎం.ఏ. హాజర్ వహాబ్ అన్నారు. బుధవారం హుజు రాబాద్ పట్టణంలో చేనేత పారిశ్రా మికుల సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం 72వ వార్షిక 84వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యుల హెల్త్ కార్డ్స్, అంత్యోదయ కార్డ్స్, నేతన్న ధర పథకా ల గూర్చి ఉన్నత అధికారుల దృష్టికి తెస్తానని, సభ్యుల ఆరోగ్యం కొరకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఈ సందర్భంగా సంఘ ఆదాయ, వ్యయాలను ప్రవేశపెట్టి 19 తీర్మానాలను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సంఘ పర్సన్ -ఇంచార్జి ఎలిగేటి ఉపేందర్, వేముల యాదగిరి, గుండేటి మహాదేవ్, ముచికట్ల వెంకటయ్య, మండల సత్యనారా యణ, మంచికట్ల సుమలత, వాణి, ఎం. కోటిలింగం పాల్గొన్నారు.

## వికలాంగునికి ద్విచక్ర వాహనం అందజేత

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని కమ్మరిపేట తండా కు చెందిన మాలోతు గంగారం అనే వికలాంగునికి మేచినేని శ్రీనివాసరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ జడ్పీటిసి చెన్నమనేని శ్రీ కుమార్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూర్య నాయక్, గోవు పరశురాములు, జెట్టి అంజయ్య, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు బాలాజీ, ఆసరి దేవరాజ్, సిద్దు రవి ప్రకాష్, నవీన్ పాలకుర్తి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ అలంకరణలో దుర్గాదేవి

**సూర్య- సుల్తానాబాద్**



దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పూసాల భక్త మార్కం దేయ దేవాలయంలో మూడవరోజు శాకంబరీ అవతారంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంక రించారు. అనంతరం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ వలస నిలయ్య, వలస భాస్కర్, పేగడ కిషన్, ఓడ్నాల రమేష్, గుండేటి రమేష్, పెగడ ఆంజనేయులు, ఎలుగం ఆంజనేయులు, మాదూరి ప్రసాద్, తన్నీరు ఆనందం, బుర్ర సునీల్ భవాని, ఎలగం శ్రీనివాస్, ఆగంధ్ల శ్రీనివాస్ లతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అసిల్ జాతి పెరటి కోళ్ల పిల్లల పంపిణీ

**సూర్య ముత్తారం**



అసిల్ జాతి పెరటి కోళ్ల పిల్లల పంపిణీ. కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా పెద్దపెల్లిలోని వివిధ మండలాలలోని గ్రామాలలో పోషకాహార భద్రత, మహిళల్లో స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం మీద అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామమును కృషి విజ్ఞాన కేంద్రం మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకొని గ్రామం సమగ్ర అభివృద్ధికి వివిధ కార్యక్రమాలను చేపడుతుంది. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని రైతులు, మహిళల్లో పోషకాహార భద్రతను పెంపొందించడానికి, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పెరటి కోళ్ల పెంపకం మీద శిక్షణ ఇస్తూ పెరటి కోళ్ల పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిడి డిఆర్డిఏ కాళిందిని మహిళలకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. పోషకాహార భద్రతలో భాగంగా షెడ్యూల్డ్ కులాల ఉపరి ప్రణాళిక కింద పెరటి కోళ్ల పంపిణీ ని సద్వినియోగం చేసుకొని వీటిని గ్రామంలోని మహిళలు ఒక ఎంటర్ప్రైస్ గా తీర్చిదిద్దాలని మండలంలో అడవి శ్రీరాంపూర్ ని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. డాక్టర్ అమాగంటి శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త అధిపతి మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం గ్రామాల్లో చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి రైతులకు వివరించారు. షెడ్యూల్డ్ ఉప ప్రణాళిక కింద కృషి విజ్ఞాన కేంద్రం పంపిణీ చేస్తున్న అసిల్ జాతి మేలైన పెరటి కోళ్ల పెంపకంను గ్రామంలోని రైతులు చేపడుతూ దీనిని ఒక ఉపాధి మార్గంగా పాటించాలని అలాగే గ్రామంలోని రైతులకి వ్యవసాయ ఆధారిత సమస్యలు ఏవైనా ఉంటే కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించి వారి నుండి వ్యవసాయ అభివృద్ధికి సలహాలను తీసుకోవాలని సూచించారు. ఈ అసిల్ జాతి కోళ్ళు సంవత్సరానికి 120 నుండి 140 వరకు గుడ్లను పెడుతుందని అలాగే మూడు నెలల్లో రెండున్నర కేజీల బరువు వస్తుందని దీని మాంసం కూడా మంచి రుచి కలిగి మార్కెట్లో అధిక డిమాండ్ కలిగి ఉంటుందని రైతులకు వివరించారు. అసిల్ జాతి కోళ్లకు గుడ్లను పొదిగే గుణము ఉండదు. గ్రామంలో మహిళలు ముందుకు వచ్చినట్లయితే వారికి కృషి విజ్ఞాన కేంద్రం తరుపున 100 నుండి 200 గుడ్ల కెపాసిటీ గల చిన్న హేచరీ యూనిట్ని కూడా ఇవ్వగలమని తెలియజేశారు. రైతులు ఈ అవకాశం ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర రావు, డాక్టర్ వినోద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మల్లీశ్వరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, శశి కుమార్ అధిక సంఖ్యలో రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.



## మురుగు కాలువలు వెంట వెంట శుభ్రపరచాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లోని ప్రతి గ్రామంలో వెంట వెంటనే మురికి కాల్వలను శుభ్రపరచాలని ఇంచార్జి ఎంపిఓ అల్వాల మారుతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయన గ్రామ కార్యదర్శులు మరి యు కారోబార్ లచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని అలాగే ఎప్పటికప్పుడు దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా ఎక్కడైనా పైపులు లీకేజ్ ఉన్నచో వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలని కారోబార్లకు, గ్రామ కార్యద ర్శులను కోరారు. ప్రతి గ్రామ కార్యదర్శి తమ తమ గ్రామాల్లో విధుల్లో సక్రమంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శులు అంబటి శంకర్, బచ్చుల ప్రసాద్, జంజర్ల అమల, ఆమీనా బాను, ముల్మూరు తిరుపతి, ప్రవళి, కారోబార్లు రాచకొండ భీమరాజు, బర్ల భూమయ్య, మరల రమేష్, సతీష్, సాగర్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిస్టర్ సింగరేణి గా సుంకరి శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**




మిస్టర్ సింగరేణి గా సుంకరి శ్రీనివాస్ రెడ్డి గెలుపొందారు. భూపాలపల్లి లో సింగరేణి స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరుగగా భూపాలపల్లి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి బహుమతులు అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి కేటికే-6 ఇంక్లైన్ లో కోల్ కట్టర్ గా పనిచేస్తున్నారు. బెస్ట్ స్ట్రాంగ్ మెన్ గా కేటీకే-6 ఇంక్లైన్ కి చెందిన ట్రామర్ బానోతు రమేష్, బెస్ట్ స్ట్రాంగ్ ఉమెన్ గా కేటీకే 5 ఇంక్లైన్ జనరల్ అసిస్టెంట్ దువ్వ అనూష, బెస్ట్ లిఫ్టర్ గా కొండాపూర్ సిఎస్ పి లో పనిచేస్తున్న కన్వేయర్ ఆపరేటర్ కోరం అనిల్ కుమార్ లు గెలుచుకున్నారు. సింగరేణి స్థాయిలో ఓరల్ ఛాంపియన్షిప్ రామగుండం-3 మరియు భూపాలపల్లి ఏరియా లు కలిసి మొదటి స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. రామగుండం -1 మరియు రామగుండం ౧ 2 ఏరియాలు కలిసి రన్నరప్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం ఎస్.కవీంద్ర, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సిఏంఓఏ ప్రతినిధి నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమకు తగ్గ ఫలితమే ఈ అవార్డు

**- ఎస్సై కొట్టే ప్రసాద్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



హెల్పింగ్ హాండ్స్ సతీష్ కు శ్రమ కు తగ్గ ఫలితమే ఈ అవార్డు అని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయనను తోటి మిత్రులు హెల్పింగ్ హాండ్స్ సభ్యులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా ఆపద వచ్చినచో నేనున్నాను అంటూ ముందుకు వచ్చే సతీష్ కు అవార్డు రావడం హర్షనీయమని పేర్కొన్నారు. ఎవరికి ఆపద వచ్చిన తాను ముందుగా స్పందించి తమ హెల్పింగ్ హాండ్స్ లో ముందుగా తాను తన వంతుగా డబ్బులు వేసిన అనంతరం ప్రతి ఒక్కరికి సమాచారం ఇచ్చి వారిచే డబ్బులు జమ చేసి ఆపదలో ఉన్నవారికి అందజేయడం ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. సతీష్ అలాగే రానున్న రోజుల్లో మరింత సేవలు చేయాలని వారు కొనియాడారు. ఇతనికి ఎన్ని అవార్డులు వచ్చినా ఇతని కష్టానికి అవార్డులు తక్కువే అని ఆయన పేర్కొన్నారు. అలాగే సామ్రాట్ రాజేష్ మరియు పెన్నును అందజేశారు. ఈ కార్యక్రమంలో నగునూరి నర్సయ్య గౌడ్, గీసగోని శ్రీనివాస్ గౌడ్, సయ్యద్ జాకీర్, డొంకెన విజయ్ నారగోని ప్రశాంత్ గౌడ్ సయ్యద్ నజీబ్,సాన సురేష్ కురుమ కల్వల సతీష్ ( తమ్ముడు) కీర్తి పూర్ణచందర్ ,నారగోని సరిత, ఎండి అజ్గర్, దెయ్యాల రాజు, డి.రమేష్, ఈరగోని సాయి, సీనియర్ జర్నలిస్టులు జబ్బర్ ఖాన్, ఆరేపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ ఇండియా హాకథాన్ బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంట్రల్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, కేంద్ర ప్రభుత్వ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్మార్ట్ ఇండియా హాకథాన్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అంతర్గతంగా హాకథాన్ పోటీలు నిర్వహించి ఉత్తమంగా ఎంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి హాకథాన్ కు పంపిస్తారు. దీనికి సంబంధించిన బ్రోచర్ ను బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ఆవిష్కరించారు. అంతర్గత హాకథాన్ కార్యక్రమం ఈ నెల 25న కళాశాలలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, కో-ఆర్డినేటర్ ఆజ్మీర నరహరి, పరిపాలనాధికారి సుమన్ రెడ్డి, పిడి పింగిళి కృష్ణారెడ్డి, ఆర్గనైజర్లు ఎన్.వంశీకృష్ణ, జి.సాయి దీక్షిత్, ఎస్.శివకృష్ణ, ఎం.రవికాంత్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు జి.దేవేంద్రచారి, జి.రాజు, బి.సంజన పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలి

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం గడపాలని జీఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఎ) లు అన్నారు. బుధవారం జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ వర్క్ షాప్స్, ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఫిట్జరాల్డ్ జేసురత్నం ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎంలు మాట్లాడుతూ ఫిట్జరాల్డ్ జేసురత్నం సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకట రమణ, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు రాజారెడ్డి, బి.సుదర్శనం, ఐలయ్య, షబ్బీరుద్దీన్, రాజేశ్వరి, మేఘన, మనోజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన బిజెపి నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




మంథని బిజెపి పార్టీ కార్యాలయంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కమాన్ అని మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో మంథని లో 20 మంది బీజేపీ సైనికులు రక్త దానం చేయడం జరిగింది. ఇందులో ఆసం శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్ గౌడ్, వడ్లకొండ తిరుపతి గౌడ్, జంగేపల్లి శ్రీనివాస్, ఆరెల్లి రాజు, రాంపల్లి శరత్, పిడుగు రమేష్, ఇరుగు రాళ్ల భాను జంగేపల్లి సారయ్య తదితరులు కమాన్ పూర్ మండలం నుండి రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి, చల్ల నారాయణరెడ్డి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మట్ట శంకర్, వడ్లకొండ తిరుపతి, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పంతకాని విశ్వతేజ, ఇరువురాల భానుచందర్, పిల్లి చంద్రయ్య, పిడుగు రమేష్, గట్టు శ్రీనివాస్, జంగపల్లి సారయ్య, ఆసం శ్రీనివాస్, జంగపల్లి శ్రీనివాస్, మండల సంతోష్, బట్టి వంశీ, కాంపెల్లి శరత్, ఆరెల్లి రాజు, తదితరులు హాజరయ్యారు.

## రక్త దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుంది

**- ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రక్త దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుందని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిభిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ప్రారంభించారు. స్వయంగా రక్తాన్ని దానం చేసి విద్యార్థుల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మాట్లాడుతూ రక్తాన్ని దానం చేయడం వల్ల మరోకరి ప్రాణం నిలబడుతుందన్నారు. సామాజిక సేవలో భాగంగా విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. క్యాంపులో 102 మంది విద్యార్థులు రక్తాన్ని దానం చేశారు. వీరికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్టిఫికెట్లు అందజేసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ రెడ్డి, డిస్పెన్సరీ ఇంచార్జి బి.రమేష్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలి.

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సూర్య,రాయికల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా ఇండ్లు మంజూరైనా లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.బుధవారం రాయి కల్ పట్టణ పర్యటనలో భాగంగా ఇందిరమ్మ లబ్ధిదారులు తాము ఇంటి నిర్మాణం చేపడు తున్నామనీ,విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేసుకోగా విద్యుత్ శాఖ అధికారులు ఆంక్షలు పెడుతున్నారని విద్యుత్ మీటర్ల మంజూరు చేయించాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మాజీమంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సత్వరమే స్పందించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంబంధిత జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి సుదర్శనం,రాయికల్ విద్యుత్ శాఖ ఏఈ నవీన్ తో చరవాణిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విద్యుత్ మీటర్ల సమస్యను అడిగి తెలుసుకున్నారు.నిరుపేదలైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు విద్యుత్ మీటర్ల మంజూరుకై నిబంధనలలో సడలింపుతో అర్హులైన వాళ్లకు విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్,రాకేష్,సింగని రమేష్, రాజారెడ్డి,కొమ్ముల ఆదిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి,కొత్తపెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

సూర్య కోరుట్ల రూరల్



మండలంలోని కల్లూరు గ్రామంలో దుర్గా నవరాత్రి ప్రోత్సహించుకొని గ్రామంలో ప్రతిష్టించిన దుర్గాదేవికి ప్రతినిత్యం అర్చకులు నియమ నిష్టలతో అమ్మవారికి విశేష పూజలు అర్చకులు నిర్వహిస్తున్నారు ప్రతి ఒక్క దినం ఒక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు భక్తులు భక్తిశ్రద్ధలు నియమ నిష్ఠలతో అమ్మవారిని కలుస్తూ పోలీసులు అవుతున్నారు భక్తుల కొంతమంది అమ్మవారి దీక్షను సేవించి సంప్రదాయ బద్ధంగ నియమ నిష్ఠలతోఅమ్మవారి దీక్షను అనుసరిస్తారు. అమ్మవారు అవతారంలో భాగంగా బాలా త్రిపుర సుందరి గాయత్రీ దేవి , మూడవ రోజుఅన్నపూర్ణ దేవి, అవతారంలో భక్తులు దర్శనం ఇచ్చారు. ప్రతి రోజు ఒక ప్రత్యేక అలంకరణలో ప్రత్యేక అన్న ప్రసాదము వివిధ రకాల పూలు పండ్ల రసాలతో అభిషేక అర్చనలు అర్చకులు భరద్వాజ శర్మ, మహిళా సోదరీమణులు దుర్గామాత పూజ, స్వాములు. పాల్గొంటు న్నారని గ్రామ మాజీ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, తెలియజేశారు. ఈరోజు పూజలో భాగంగా గజం కిషన్ దంపతులు మల్లయ్య దంపతులు చెక్కిళ్ల చిన్న దంపతులు అలాగే వంశీ, వెంకటేష్, అఖిల్, వినయ్, రాకేష్, బబ్లు, విశాల్, అనిల్, పవన్, బి వెంకటేష్ స్వామి, మహిళామణులు ప్రతి రోజు కుంకుమ పూజలలో లో పాల్గొంటున్నారు పూజ విద్యార్థి పూజలు ఉత్తమ విద్యను అందించాలని అమ్మవారిని కొలుస్తూ ఆదారిస్తున్నారని మాజీ సర్పంచ్ అంజయ్య తెలియజేశారు.

## దుర్గామాతను దర్శించుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

సూర్య కొడిమ్యాల

కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు పూడూరు,అప్పారావుపేట గ్రామాల్లోని దుర్గామాత మండపాలను బుధవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ దర్శించుకుని ఆ అమ్మ దయ చొప్పదండి నియోజకవర్గం ప్రజలు అందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నానన్నారు.వారి వెంట సర్పంచుల ఫోరం తాజా మాజీ అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు,పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు రోడ్డ శరత్,మాజీ మండల అధ్యక్షులు చింతపంటి ఆదయ్య, సురుగు శ్రీనివాస్, పట్టణ శాఖ అధ్యక్షులు కొత్తూరి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ బల్కం మల్లేశం యాదవ్, మాజీ సర్పంచులు ఏగుర్ల తిరుపతి, గరిగంటి మల్లేశం, ఒల్లాల లింగాగౌడ్,బైరి వెంకటి, చట్ పల్లి హరేందర్, సింగిల్ విండో డైరెక్టర్ పర్లపల్లి ఆనందం, నాయకులు రామంచ లక్ష్మణ్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ మొగిలిపాలెం రమేష్, మహిళా నాయకురాలు గాదె స్రవంతి, బొజ్జ పవన్, నీలగిరి విద్యాసాగర్ రావు, గడ్డమీది రమేష్ గౌడ్ నిర్వాహకులు ఒల్లాల జలంధర్ గౌడ్, బైరి కార్తీక్, చెన్న నరేందర్, మల్లేశం, భవాని అమ్మవారి భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## 26న చెరుకు రైతులు తరలి రావాలి

### - షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకై మంత్రుల పర్యటన

సూర్య మల్లాపూర్



షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రులు, వ్యవసాయ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో సెప్టెంబరు 26న స్థానిక చెరుకు రైతులతో ముఖాముఖి అభిప్రాయాల సేకరణ కార్యక్రమానికి రైతులు అంతా పార్టీలకు అతీతంగా తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏండ్ల కల నెరవేరబోతుందని ముత్యం పేట్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణలో భాగంగా 26న జరగబోయే సమావేశానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘు నందన్ రావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరవుతారని స్థానిక చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి నారాయణ రెడ్డి, గడ్డం లక్పతి రెడ్డి, అంతడపుల నర్సయ్య, నల్ల బాపు రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మరిపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఊరు ఊరికో జమ్మి చెట్టు.. గుడి గుడికో జమ్మి చెట్టు..

సూర్య కొడిమ్యాల 02

కొడిమ్యాల మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ఆవరణలో జమ్మి మొక్క నాటిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన ఊరు ఊరికో జమ్మిచెట్టుగుడి గుడికో జమ్మి చెట్టు కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోనీ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జమ్మి మొక్కకు పూజలు ప్రత్యేకమైన పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ఆవరణలో జమ్మి మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి జమ్మి మొక్క నాటడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అధినేత మాజీ రాజ్యసభ సభ్యులు చేపట్టిన ఊరు ఊరికో జమ్మి చెట్టు గుడి గుడికో జమ్మి చెట్టులో భాగంగా మన సంప్రదాయం మనకు గుర్తు ఉండేలా ప్రతి దసరాకి జమ్మి ఎంత ముఖ్యమో మన అందరికి తెలుసు కాబట్టి అందులో భాగంగా మేము కూడా మా వెంకటేశ్వర ఆలయంలో మొక్క నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రైతుబంధు సమితి అంకం రాజేశం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, సోషల్ మీడియా కన్వీనర్ మొగిలి పాలెం. రమేష్, రామంచ లక్ష్మణ్, బైరి వెంకటి, రామచంద్రం, మధుసూ దన్, హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జిఎస్టి తగ్గింపుపై హర్షం

సూర్య జూలపల్లి



జిఎస్టి తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద బుధవారం బిజెపి జిఎస్టి ప్రచార అభియాన్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ అమరగాని ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలా భిషేకం చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు భూసారపు రవీందర్,వెంసాని కొమురయ్య,అలుబోజు శ్రీనివాస్, దొడ్ల రాజయ్య,కంచి శ్రీనివాస్, మానుమండ్ల నర్సింగం,మాధవ రెడ్డి,కళ్లెం ప్రతాప రెడ్డి,వెంసాని ఐలయ్య, మల్లెత్తుల బాలయ్య, కార్యకర్తలుపాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ చైతన్య పాదయాత్రకు ఘన స్వాగతం పలికిన మేడిపల్లి విశ్వబ్రాహ్మణులు

సూర్య మేడిపల్లి



విశ్వకర్మల సాంస్కృతిక, సామాజిక, సాధికారతకు రాజకీయ చైతన్యం ఆర్థిక స్వావలంబనకు అదిలాబాద్ నుండి అసెంబ్లీ వరకు1500 కిలోమీటర్ల పాదయాత్రకు శ్రీకారం చుట్టిన శ్రీ విశ్వనాధుల పుష్పగిరి పాదయాత్రకు బుధవారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలో మేడిపల్లి విశ్వబ్రాహ్మణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వైస్ ప్రెసి డెంట్ గుండోజి కరుణాకర్, మేడిపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ పొలాస జనార్ధన్, అఖిలభారత విశ్వ పరిషత్ మండల ప్రెసిడెంట్ మేడిపల్లి ప్రవీణ్ కుమార్, క్యాషియర్ మేడిపల్లి నరేష్, కార్యవర్గ సభ్యులు మేడిపల్లి లక్ష్మీనారాయణ, మేడిపల్లి నారాయణ చారి, చిలువేరు గంగాచారి, చెక్కపల్లి జనార్దన్, చౌడారపు నారాయణ, అదిలాపురం లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## క్రీడాకారులకు బహుమతులు అందజేత

సూర్య, సెంటినరీ కాలనీ

గత రెండు రోజులుగా మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ మేరా యువ భారత్, రామగిరి ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు మండలాల బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణు వర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, 400 మీటర్ల రన్నింగ్, షాట్ ఫుట్ పోటీల్లో మంథని జేఎన్టీయూ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లోనూ ఆధిపత్యం చెలాయించి బహువ ఎతులు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్, మై భారత్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జి మహేష్ కుమార్, పరిపాలన ాధికారి సుమన్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, జి.సునీల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ పాల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## దుర్గామాత మండపం వద్ద మహా అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసిన కూస సతీష్ దంపతులు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊషన్నపల్లి హనుమాన్ టెంపుల్ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దేవి శరన్నవరాత్రుల సందర్భంగా మూడవరోజు బుధ వారము కూస స్వాతి- సతీష్, దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరు సంతోషంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. దుర్గా దేవి అనుగ్రహం మా గ్రామం పై ఎల్లవేళలా ఉండాలని వారు వేడుకున్నారు. ఈరోజు దుర్గామాత అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. గ్రామ పురోహి తులు వేద పండితులు నిట్టూరి అంబరీష్ శర్మ పూజలు నిర్వహించి భక్తుల కు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాతను మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు మంద తిరుపతి, మేడిద సంజీవరెడ్డి, కూస రాజు, ముస్కు దండ రామన్న,ముస్కు శివరామకృష్ణ, మేడిద సంపత్, ధరణి మణికంఠ చారి, పెండ్లి రవి కిరణ్ , ముస్కు సంపత్ రెడ్డి ,పెల్లి సాయికిరణ్ ,పొన్నాల సంతోష్ , ముస్కు తిరుపతి, జునుమల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం మరో రెండు పథకాలు

**సూర్య, ఇల్లంతకుంట**

మైనార్టీల సంక్షేమం కోసం మరోరెండు కొత్త పథకాలను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు దూదేకుల సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్,బడుగు బలహీన వర్గాలకు ఎప్పుడు తోడుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ జమల్‌లు కలిసి తెలిపారు.బుధవారం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసిందన్నారు. అలాగే రెండు కొత్త పథకాలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొన్ని రోజుల క్రితం లాంచనంగా ప్రారంభించారని తెలిపారు."ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన", "రేవంతన్నా కా సహారా - మిస్కీన్‌ల కోసం" పేరుతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించిన పోర్టల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఈ రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని మండలములోని నూర్ భాష సంఘం వారికి పిలుపునిచ్చారు. ఈ రెండు పథకాలు మైనారిటీల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తాయి. అని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయి" అని వెల్లడించారు."వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుంది" అని తెలిపారు.ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు ఇవ్వడం వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తుంది" అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి వెంటనే అమలు చేసే నాయకుడు. ఆయన దూరదృష్టి వల్లే ఈ పథకాలు వెలువడ్డాయి" అని పేర్కొన్నారు.ఈ రెండు పథకాలకే ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించడం మైనారిటీల పట్ల అంకితభావానికి నిదర్శనం" అని తేల్చారు. "లబ్ధిదారులు ఈ సాయాన్ని కుటుంబాభివృద్ధికి వినియోగించుకోవాలనీ సూచించారు. మైనారిటీల అభివృద్ధి అంటే కేవలం సబ్సిడీలు కాదు, వారిని స్వయం ఉపాధికి దారి చూపడం అని స్పష్టం చేశారు. కుటుంబ పోషణకు తోడ్పడటమే కాకుండా, మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంచుతాయన్నారు. చిన్న వ్యాపారాల ద్వారా సంపాదన పెరిగితే,



వారిలోని యువతకు చదువులోనూ, ఉపాధిలోనూ మెరుగైన అవకాశాలు లభిస్తాయిఅని చెప్పారు.ప్రభుత్వం మైనారిటీల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఎవరూ వెనుకబడకుండా అందరికీ సమాన అవకాశాలు ఇవ్వడమే మా సంకల్పం" అని వెల్లడించారు."ఈ పథకాలు తాత్కాలిక సహాయం మాత్రమే కాదు, మైనారిటీల దీర్ఘకాలిక స్థిరమైన అభివృద్ధికి పునాది" అని అన్నారు."సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మైనారిటీల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న పథకాలను అమలు చెయ్యాలని మహమ్మద్ జమల్ అన్నారు 1.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన- వితంతువులు, విడాకులు పొందినవారు, అనాథలు, అవివాహిత మహిళలకు 50,000 సాయం.2.రేవంతన్నా కా సహారా - మిస్కీన్‌ల కోసం ఫఖీర్, దుదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాలు, ఒక్కొక్కరికి 1.00 లక్ష గ్రాంట్,ఈ నెల 19నుండీ వచ్చే నెల 06 వరకు చివరి తేదీ అనిఆన్‌లైన్ TGOBMMS వెబ్‌పోర్టల్ (tgobmms.cgg.gov.in) మండల నూర్ భాష సంఘం వారు దరఖాస్తు చేసుకోవాలని మండల నూర్ భాష సంఘం అధ్యక్షుడు మొహ్మద్ సలావుద్దీన్ కోరారు.

## ఆటపాటలతో అదరగొట్టిన నేతాజీ డిగ్రీ కాలేజ్ విద్యార్థులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఫ్రెషర్స్ పార్టీని ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని గాజుల మల్లయ్య ఫంక్షన్ హాల్లో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం సహకారంతో చేసిన క్లాసికల్, ఫోక్ సాంగ్స్‌తో నృత్యాలు అందరినీ అలరించాయి. విద్యార్థులలో ఉన్నటువంటి కళలను బయటకు తీయడానికి "ఫెస్ట్ టు బెస్ట్", "పెయింటింగ్" మొదలైన కార్యక్రమాలలో విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్విధర్ రావు మాట్లాడుతూ నేతాజీ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని కోరారు. అనంతరం ఈవెంట్స్ లలో అద్భుతమైన ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థిని,విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.అనంతరం అధ్యాపక బృందాన్ని కళాశాల యాజమాన్యం శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. యాజమాన్యాన్ని కూడా అధ్యాపక బృందం శాలువా, జ్ఞాపకతో సన్మానం చేశారు.



## కుమ్మరిపల్లిలో కన్నుల పండగ తెప్పోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం కుమ్మరపల్లి గ్రామంలోని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.ఉత్సవ మూర్తులకు అర్చకులు రాంగోపాల్ ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. మహిళలు మంగళహారతితో అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బతుకమ్మ సంబరాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సామల వివేకానంద పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఘనంగా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సామాజిక సేవలను అలవర్చుకోవాలని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉన్నదని,ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కే.విజయ రఘునందన్ మాట్లాడుతూ పూలను పూజిస్తూ మహిళలు పాడే బతుకమ్మ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ,స్నేహం,బంధుత్వం, ఆప్యాయతలు,భక్తి లాంటివి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయని అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.శ్రీధర్,కేదారేశ్వర,బీ.వెంకటేశం చంద్రమౌళి, రాజయ్య,ఆంజనేయులు,సురేష్ శశిధర్,సరోజన,అరుంధతి,విజయ,సుజిత, మమత,చంద్రశేఖర్,రాజశేఖర్,శ్రీనివాస్,అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవా కార్యక్రమాలతోనే దేశ భవిష్యత్‌కు పునాదులు

**- జి.జె.సి ప్రిన్సిపాల్ దేవరాజం**

**- ఘనంగా ఎన్ఏస్ఏస్ దినోత్సవం**

**సూర్య,ఇల్లంతకుంట**

విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని దేశ భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం పిలుపునిచ్చారు. బుధవారం ఇల్లంతకుంట లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం అధ్యక్షతన ఎన్ ఏస్ ఏస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, సామాజిక దృక్పథంతో సాంఘిక దురాచారాలను రూపుమాపణంలో ముందుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే విధంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎన్ ఏస్ ఏస్ ప్రోగ్రాం అధికారి బి. కుమార్ స్వామి ఎన్ఎస్ఎస్ యొక్క మోటో అయిన నాట్ మీ బట్ యు, ఎన్ ఎస్ ఎస్ యొక్క లక్ష్యాలు ఆశయాలను గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు వివరించారు. సామాజిక కార్యక్రమాలలో దేశ అభివృద్ధిలో వాలంటీర్ల యొక్క పాత్రను తెలియజేసి సామాజిక అవగాహనలాంటి కార్యక్రమాలలో పాల్గొని కళాశాల అభివృద్ధికి, మీ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని వాలంటీర్లకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాప బృందం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆరోగ్యమిత్ర అకాలమరణం పట్ల నివాళులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



గత 18 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఆరోగ్యమిత్రగా జీజిహెచ్ సిరిసిల్ల నందు సేవలందించిన కూర కవిత అకాలమరణం చెందారు. వారి పార్తివదేహానికి ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. ఎం.రాజు, జిల్లా మేనేజర్ విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల టీం లీడర్ బండి తిరుపతి, AO కృష్ణ రెడ్డి, జిల్లా ఆరోగ్యమిత్రలు నివాళులు అర్పించారు.

## ఇల్లంతకుంట జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సూర్య,ఇల్లంతకుంట**




ఇల్లంతకుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బుధవారం విద్యార్థినులు రంగు రంగుల పూలను సేకరించి, పూలతో బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో, భక్తి శ్రద్ధలతో ఆడుతూ తమ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించారు. కళాశాల ప్రాంగణం విద్యార్థినుల ఆట పాటలతో సందడిచేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దేవరాజం మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని, ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయన్నారు.విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మమత, నయీముద్దిన్, మల్లారెడ్డి, శ్రీనివాస్, దేవరాజ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 26న ఏఐటీయూసీ మహాసభను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అక్టోబర్ 26న మహా సభను విజయవంతం చేయాలంటూ బుధవారం రోజున జిల్లా కేంద్రం లోని ఏఐటీయూసీ భవన్ లో సమావేశాన్ని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమా వేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి,జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 26న జరుపతలపెట్టిన ఏఐటీ యూసీ జిల్లా మహాసభను వేములవాడలోని గుమ్మి పుల్లయ్య భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇట్టి మహాసభకు ఏఐటీయూసీ అనుబంధ ప్రజాసంఘాల నాయకులు,గ్రామ పంచాయతీ,మున్సిపల్,పవర్ లూం, అంగన్వాడీ, రెండవ ఏఎన్ఎంలు,ఎన్ హెచ్ఎం కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్, హమాలిల కార్మిక కర్షక ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు పంతం రవి,మిడ్ డే మీల్స్ జిల్లా కన్వీనర్ మీసం.లక్ష్మన్,నాయకులు,గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# పోలీసులు, బార్ సభ్యుల సేవలు ప్రశంసనీయం

## - జిల్లా జడ్జి రత్న పద్మావతి

**సూర్య జగిత్యాల**

జాతీయ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో కృషి చేసిన పోలీస్ అధికారుల, జగిత్యాల కోర్టు బార్ సభ్యుల, సిబ్బంది సేవలు అభినందనీయమని జిల్లా జడ్జి రత్న పద్మావతి ప్రశంసించారు. రాజీ మార్గాన కేసులను పరిష్కారానికి కృషిచేసిన వారినీ అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. సెప్టెంబర్ 13వ తేదీన జరిగిన మెగా లోక్ అదాలత్ లో 3214 కేసులను పరిష్కరించినట్లు జడ్జి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రత్న పద్మావతి మాట్లాడుతూ పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది ఎంతో కష్టపడి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ



మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. గతంలో ఎప్పుడు లేని విధంగా కేసులను పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందిస్తూ రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. అదనపు జిల్లా జడ్జి నారాయణ, సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ, మెజిస్ట్రేట్ శ్రీనిజ కొహిర్కార్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు రాచకొండ శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి అంది మారుతి, పట్టణ సీఐ కరుణాకర్, ఎస్సైలు, జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛత హి సేవలో భాగంగా సఫాయి మిత్ర సురక్షా షహర్

**సూర్య కోరుట్ల టౌన్**




మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు అయ్యప్ప గుట్టలో గల PHC సెంటర్లో బుధవారం స్వచ్ఛతాహి సేవ సఫాయి మిత్ర సురక్ష షహర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించి రక్త పరీక్ష ఇతర పరీక్షలు చేయించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ హెల్త్ క్యాంప్ నిర్వహించిన గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి లక్ష్మణ్ డాక్టర్ కె అచ్యుత్ డిఎం అండ్ హెచ్ ఓ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పారిశుధ్యంలో పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు మరువరానివని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు.వీరి సేవలను గుర్తించి వారిని గౌరవించాలని అన్నారు.పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క కార్మికుడు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఈ హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వాతి లక్ష్మణ్, డాక్టర్ కె. అచ్యుత్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మజీద్, P.H.M హాస్పిటల్ సిబ్బంది, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యలు తీర్చాలని కమిషనర్ మహిళలు వినతి

**సూర్య,రాయికల్**



మున్సిపల్ కార్యాలయానికి సమీపంలో గల 3వ వార్డ్ శివాజీ నగర్ కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని కాలని సమస్యలు తీర్చాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్కి వినతి పత్రం అందజేసారు.వార్డులో సి.సి.రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో వర్షాకాలంలో బురద,మురుగు సమస్యలు అధి కమవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాక విద్యుత్ స్తంభా లు,వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రివేళ బయటకు వెళ్ళడం కష్టమ వుతోందని కాలని వాసులు వాపోయారు.చిన్నపాటి వర్షానికి బురదమయమై పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వ్యాన్లు,టాక్సీలు మట్టిలో దిగబడుతున్నాయని, కనీస సౌకర్యాలు కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, సి.సి. రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన చేపట్టాలని వారు కమిషనర్ను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వారితో మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో ఎక్కడెక్కడ సిసి రోడ్డు, డ్రైనేజీ, విద్యుత్ స్తంభాల అవసరాలు ఉన్నాయో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఖచ్చితంగా సమస్యను పరి ష్కరిస్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రం సమర్పించిన వారిలో కాలని వాసులు గంగవ్వ,మానస,రమ,జ్యోతి, లక్ష్మి,లత,జయసుధ,పద్మ, రజిత,శ్వేత తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘం భవనంకి 3 లక్షలు ఎంపీ నిధులు మంజూరు

**సూర్య,రాయికల్**



మండలంలోని కిష్టంపేట పద్మశాలి సంఘం భవనంకి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ 3 లక్షలు నిధులు మంజూరు చేయగా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ పద్మశాలి సంఘం ప్రతినిధులకు ప్రొసీడింగ్ కాపీ అందజేశారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,గ్రామ అధ్యక్షులు ఆడెపు సురేష్,సీనియర్ నాయకులు మల్లేష్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## స్వస్త్ నారీ శాశక్త్ అభియాన్ ప్రారంభం

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అర్బన్ వైద్యాధికారి వాణి రెడ్డి ఆధ్వర్యంలో స్వస్త్ నారీ శాశక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కంటికి సంబంధించిన నిపుణులు డాక్టర్ సుజాత, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వైద్యులు శిరీష, జనరల్ సర్జరీ విభాగానికి సంబంధించిన డాక్టర్ వెంకటేష్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ అంగన్వాడీ టీచర్లు పోషణ అభియాన్ గురించి వివరించారు. పౌష్టిక ఆహారం,ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అర్బన్ వైద్యాధికారి డాక్టర్ వాణి బిపి, షుగర్ వ్యాధులపై, ప్రజలకు యోగా,యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, మెప్మా టీఎంసీ సోమిడి శివకుమార్, స్పెషలిస్ట్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా బతుకమ్మ వేడుకలకు గ్రామాల్లో ఏర్పాట్లు చేయాలి

**సూర్య,రాయికల్**



బీజేపీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓకి బతుకమ్మ, దసరా పండుగలు ఘనంగా నిర్వహించాలని కోరుతూ నాయకులు వినతి పత్రం అందజేసారు.గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేక పారిశుద్యం,వీధిలైట్లు మొదలయినవి ఇబ్బందులు ఉన్నవని,తెలంగాణ ఆత్మగౌరవ హిందూ పండుగలు అయినా బతుకమ్మ,దసరా పండుగలను గ్రామాల్లో ఘనంగా జరిగేలా చూడాలని,బతుకమ్మ గాట్లు పరిశుభ్రతగా ఉంచాలని,చెరువులు,కుంటలకు తగిన లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వినతిపత్రం అందజేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆకుల మహేష్,మండల ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి,పార్టీ ఉపాధ్యక్షులు ఉడుత రవీందర్,సంకోజీ మహేష్, కార్యదర్శులు శేఖర్,సత్తయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానేరు వాగుపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.77 కోట్లు మంజూరు

### - గన్నేరువరం ప్రజల కృతజ్ఞతలు

**సూర్య కరీంనగర్**



గన్నేరువరం మండల ప్రజల దశాబ్దన్నర కాలం నాటి వాంఛ అయిన మానేరు వాగు పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో రూ.77 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు గన్నేరువరం మండల ప్రజలు కరీంనగర్ మహాశక్తి దేవాలయంలో బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల బలమైన కోరిక, స్థానిక ఎమ్మెల్యే పట్టుదల తమను ముందుకు నడిపించాయని, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వద్ద పలుమార్లు విజ్ఞప్తి చేసి నిధులు సాధించామని బండి సంజయ్ తెలిపారు. బ్రిడ్జి నిర్మాణంతో గన్నేరువరం, చుట్టుపక్కల మండలాల ప్రజలకు రవాణా సౌకర్యాలు కలుగుతాయని, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు.

## జూపాకలో అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహ కమిటి ఆధ్వర్యంలో గ్రామ బస్టాండ్ కూడలి వద్ద బుధవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటి, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ కౌన్సిల్ విజయాలు

### - కరీంనగర్ సర్కిల్ ఆఫీసులో ట్రోఫీల అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉమ్మడి జిల్లా కరీంనగర్ స్పోర్ట్స్ కౌన్సిల్ గత సంవత్సరం (2024-25) ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించగా, ఈ సంవత్సరం నిజామాబాద్‌లో జరిగిన హాకీ టోర్నమెంట్‌లో మూడవ స్థానం, వరంగల్‌లో జరిగిన ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్, చెస్ టోర్నమెంట్‌లలో రెండవ స్థానం గెలిచింది.ఈ విజయాల సందర్భంగా గెలుచుకున్న ట్రోఫీలను బుధవారం కరీంనగర్ సర్కిల్ ఆఫీసులో సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో DEలు రాజం, లక్ష్మారెడ్డి, ఉపేందర్, తిరుపతి,EE సివిల్ శ్రీనివాస్, SCO రాజేంద్ర ప్రసాద్, PO చంద్రయ్య పాల్గొన్నారు.అలాగే స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శులు ఇ.ఎల్.పి. రాజు, జి.రాజ్‌కుమార్, కే.అనిల్ కుమార్తో పాటు క్రీడాకారులు జి.శ్రీనివాస్, సంపత్ కుమార్, ఎల్.శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు, నాగరాజు, దేవరాజ్, జగదీశ్వర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్, ఐరన్ షాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య బోయినిపల్లి**



గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్వై కార్యకర్త ఉప్పుగండ్ల జలంధర్ రెడ్డి బోయినిపల్లి మండల కేంద్రంలో నూతన ఎలక్ట్రికల్ & ఐరన్ షాప్ ను, చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. బోయినిపల్లి మండల కేంద్రంలో నాణ్యమైన, ఐరన్, స్టీల్ వస్తువులు, అందుబాటులోకి తెచ్చినందుకు, ఈ సందర్భంగా జలంధర్ రెడ్డిని అభినందించారు. ఈ అవకాశాన్ని బోయినిపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మొక్కల ప్లాంటేషన్, పిచ్చి మొక్కలు తొలగింపు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర) ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హన్మంతునిపేటలో రోడ్‌కి ఇరు వైపులా మొక్కలు నాటి పిచ్చి మొక్కలు తొలగించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి కార్యదర్శి అశోక్,ప్రోగ్రాం అధికారి కే.సదయ్య, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# కరీంనగర్ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నాం

**- బండి సంజయ్ సహకరిస్తున్నారు - ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత**

**- రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**- కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి మహాశక్తి అమ్మవారిని దర్శించుకున్న పొన్నం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హుస్నాబాద్ నియోజకవర్గంసహా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకరిస్తున్నారని చెప్పారు. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బండి సంజయ్ ఆహ్వానం



మేరకు పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లోని మహాశక్తి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో కలిసి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత 18 ఏళ్లుగా అమ్మవారి మాల వేసుకుని మహా శక్తి ఆలయంలో సర్వేజనా సుఖినోభవ (అందరూ బాగుండాలి) దీక్ష చేపట్టి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. బండి సంజయ్ ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాజకీయాలు వేరు, అభివృద్ధి వేరు అని పేర్కొన్న పొన్నం ప్రభాకర్ సహృద్భావ వాతావరణంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రిగా ఉన్నందున హుస్నాబాద్ సహా కరీంనగర్



పార్లమెంట్ పరిధిలో ఏ సమస్య ఉన్నా బండి సంజయ్ దృష్టికి తీసుకెళుతున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. తామిద్దరం(బండి సంజయ్, పొన్నం ప్రభాకర్) విద్యార్థి సంఘం నుండి ఎదిగిన నేతలమని, ప్రజల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని చెప్పా రు. జిల్లా అభివృద్ధిలో మా పాత్ర ఉండేలా పనిచేస్తున్నామని వివరించారు.

# వెయ్యి గుడులు కాదు వెయ్యి బడులు తెరవండి

**- టి. స్కైలాబ్ బాబు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

దళిత వాడల్లో వెయ్యి దేవాలయాలకు బదులుగా వెయ్యి బడులను తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో కెవిపిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రెండో మహాసభను కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు హాజరైనారు. వారు మాట్లాడుతూ దళిత వాడల్లో వెయ్యి దేవాలయాలకు బదులుగా వెయ్యి బడులను, ఆసుపత్రులను నిర్మించేందుకు కృషి చేయాలని అప్పుడే సమాజం ఎదుర్కొంటున్న అసమానత లను రూపుమాపడానికి దోహద పడుతుందని అన్నారు.ఆర్ఎస్ఎస్,బిజెపి రాజ్యాంగ రద్దుకు చేస్తున్న కుట్రలను యువతరం ప్రతిఘటించాలని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలపై పోరాడాలని పిలుపు నిచ్చారు.బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ హిందుత్వ నియంతృత్వ ఎజెండా అమలును కార్మిక,కర్షక



శక్తులతో కలిసి సామాజిక శక్తులు అడ్డు కోవాలని చెప్పారు.సనాతన ధర్మం ముసుగులో మనువాద భావజాలాన్ని ఆర్ఎస్ఎస్,బిజెపి హిందుత్వ శక్తులు పథకం ప్రకారం ముందుకు తీసుకొస్తుందని,ఈ విధానాన్ని సామాజిక శక్తులు అడ్డుకోవాలని అన్నారు.బిజెపి తన రాజ్యాంగ వ్యతిరేక స్వభావాన్ని పార్లమెంట్ సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు దేశం మరువదన్నారు. ప్రజా స్వామ్యం,సామాజిక న్యాయ వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమిచాలని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ రంగానికి ఆహార సబ్సిడీకి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పూర్తి స్థాయిలో నీదులకోత విధించి అట్టడుగు వర్గాలకు ద్రోహం చేసిందని విమర్శించారు.బిజెపి విధానాలపై దేశవ్యాప్త పోరాటానికి కెవిపిఎస్ సామాజిక శక్తులను కలుపుకొని పోరాడుతుందని తెలి పారు.బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలలో కుల వివక్ష అంటరానితనం కొనసాగితే సహించేదిలేదని,పండగలు ఉత్సవాలన్నీ ప్రజలు సమైక్యంగా జరుపుకోవాలని చెప్పారు.సామాజిక మాధ్యమాలలో మహనీయుల ఆశయాలను కుల నిర్మూలన లక్ష్యాలను విస్తృతంగా ప్రచారం చేయా లన్నారు.కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం,జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేయించి అంటరానితనం కుల వివక్షత నిర్మూల కోసం కేవీపీఎస్ నిర్విరమమైనా పోరా టం చేసిందని తెలిపారు.అట్రాసిటీ బాధితులకు రావాల్సిన పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్,డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి విమల,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి,గన్నేరపు నర్సయ్య, సీఐటీయూ జిల్లా నాయకులు రమేష్ చంద్ర, సూరం పద్మ,మిట్టపెల్లి రాజమల్లు,ఎం.ప్రతాప్ కుమార్,నరేష్ నరేందర్, అనూక్ దుర్గాప్రసాద్, వినయ్,నరేందర్ సురేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**తేజస్ డిఫెన్స్ అకాడమీలో...**

# 'Tejas Spark' ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రాం

**- ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు - అలరించిన జబర్దస్త్ ,మై విలేజ్ షో కళాకారుల ప్రదర్శన**

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి తేజస్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ పార్టీ మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు. అకాడమీ చైర్మన్ సతీష్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యేను యాజమాన్యం, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థు లను ఎమ్మెల్యే విజయరమణ రావు సన్మానించి అభినందించారు.అలాగే విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ప్రతి సంవత్సరం నిర్వహించే తేజస్ స్పార్క్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రాం ఈ ఏడాది కూడా భిన్నంగా జరిగింది. ఇందులో జబర్దస్త్ నటులు, మై విలేజ్ షో ఆర్టిస్టులు, కమెడియన్ సదన్న పాల్గొని విద్యార్థులను అలరించారు.రాబోయే పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు, ర్యాంకులు సాధించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు ఆకాంక్షించారు.



## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు


**సూర్య - పెద్దపల్లి రూరల్**



మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలలో బతుకమ్మ వేడుకలు యాజ మాన్యం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ పూల పండుగగా భావించే పూలను పూజించే బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటామని కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత అన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ పవన్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ హెచ్‌ఓడిలు వంశీ, సదానందం, శ్రీధర్ జయంత్ రెడ్డి, సంతోష్,అనిల్ ఆర్షియా, శశి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి మారేడుపల్లి ఉండేడా గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అందజేసారు ఈ సందర్భంగా 14 మంది మారేడుపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముంజంపెల్లి గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందేశారు.మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్ళడం జరుగుతుందని,అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని,మొదటి విడతలో ఇల్లు రాని వారు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఎంత మంది అర్హులైన పేద లబ్ధిదారులు ఉంటే అంత మందికి ఇళ్లను మంజూరు చేస్తామని,ప్రభుత్వం నుండి అం దించే 5 లక్షల రూపాయలను దశల వారిగా లబ్ధిదారులకు అందియడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, ఉమ్మడి కాంగ్రెస్ మండ ల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి రమేష్,పుదుర్ రమేష్, బాలసాని మల్లేశం, ఆవుల తిరుపతి, గుండ సదానందం, మ్యాన రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**- ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కోట పబ్లిక్ స్కూల్లో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థినీలు రంగురంగుల పూలతో బతుక మ్మలను అలంకరించి సాంప్రదాయ క్రీడలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే అసాధారణ పండుగ, మహిళల ఐక్యతకు వేదిక అని పేర్కొన్నారు. సంప్రదాయాలను కాపాడి కొత్త తరానికి అందించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోట ఇన్స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ డి.అంజిరెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ మహి ళల ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలో స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణకు ఎత్తిపోత నిలిపివేత 3.29 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వా యర్‌కు ఎత్తిపోత నిలిపివేశారు.3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.29 టిఎంసి నీరు నిల్వ వుందని అధికారులు తెలిపారు.గత మూడు రోజులు ఒక పంపు ద్వారా ఎత్తిపోయగా బుధవారంకు 3.29 టిఎంసిలు చేరాయి.బతుకమ్మ, దసరా సెలవులతో రిజర్వాయర్‌కు సందర్శకుల తాకిడి పెరిగింది.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

## -సీఎండీ నేనావత్ బలరాం నాయక్ ఉత్తర్వులు విడుదల

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31 మరియు అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీస్ చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు.



ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ (పర్సనల్)గౌతమ్ పోట్రు లతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్ , ఐఆర్ & పిఎం) అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.

**ఏరియాల వారీగా: -**

రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమ బద్ధీకరించడం జరుగుతుంది. అలాగే భూపాల పల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 & అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మంద మర్రిలో 64 మందికి, కార్పొరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1 గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

## పోగొట్టుకున్న ఫోన్ ను అందించిన పోలీసులు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల వాస్తవ్యుడైన మొహమ్మద్ సాజిద్ గత నెల 26న సికింద్రాబాద్ నుండి జమ్మికుంటకు రైల్ మార్గాన వస్తుండగా తన మొబైల్ ని పోగొట్టుకున్నాడు. దానికి సంబంధించిన కంప్లైంట్ ను గత నెల 28న ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ఆచూకీ కనుకోని ఫిర్యాదు దారుడికి (మొహమ్మద్ సజ్జిద్ కి) ఈనెల 24న అందించడం జరిగిందని, త్వరతగతిన మొబైల్ ఆచూకీ ఛేదించిన కానిస్టేబుల్ కుమారస్వామిని ఎస్సై క్రాంతికుమార్ అభినందించారు .

## రోడ్డంతా బురద.. రాకపోకలకు బాధ

**సూర్య,మంథని రూరల్:**



మంథని మండలంలోనీ చిన్నఓదాల గ్రామంలో ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు బురదమయమ య్యాయి.చిన్నఓదాల బస్టాండ్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలతో పాటు బురదగా తయారైంది.టెంపుల్ కు వెళ్లే భక్తులు,రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.రోడ్డు మంజూరు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని, హనుమాన్ భక్తులు,రైతులు కోరుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం

**సూర్య మల్యాల**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారి శక్తి అభియాన్ కార్యక్రమం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు ఇందులో బాగంగా పోషకహార స్టాల్ తక్కువ బరువు ఉన్న పిల్లలకి మెడికల్ అసెస్మెంట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ బి నరేష్ సిడిపిఓ వీరలక్ష్మి అరవింద, సూపర్వైజర్లు పవిత్ర, శారద, స్వప్న, గౌతమి,అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, తల్లులు చిన్నారులు తదితరులుపాల్గొన్నారు

## రాజన్న ఆలయ గోశాలకు వీధి దీపాల విరాళం


**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి హైదరాబాద్ సరూర్నగర్కు చెందిన ప్రణమ్య ఎలక్ట్రికల్ (సుమన్ శర్మ) బుధవారం 10 విద్యుత్ వీధి దీపాలను ఆలయ కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవికి అందజేశారు. వారి వెంట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రఘునందన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

## సిరిసిల్ల డీపీఆర్ఓ సస్పెన్షన్

### - ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**సూర్య సిరిసిల్ల**



PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, RAJANNA SIRCILLA.
Present:-Sri Sandeep Kumar Jha, I.A.S.,

No.A3/1354/2025 Dated:24.09.2025

Sub:- Public Servants – Rajanna Sircilla District – Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla – Posting of Adverse item against the Officials' Government Whip, Sri Aadi Srinivas in the Rajanna Sircilla District Officers Association whatsapp group – gross negligence in attending legitimate duties - placed under suspension under sub rule (1) of Rule 8 of T.C.S.(CC&A) Rules 1991 – Orders – issued.

Read:- Adverse item posted in District Officers Association of Rajanna Sircilla whatsapp group on 24-09-2025.

ORDER:

WHEREAS it has come to the notice of the undersigned that, Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla had posted adverse item against the Government Whip & MLA Vemulawada (Sri Aadi Srinivas) in the Rajanna Sircilla District Officers Association whatsapp group, being a responsible district officer, which shows the employee is not discharging his legitimate duties properly & creating friction among various groups. Further, the individual is involving in personal affairs of other officials / Sri Aadi Srinivas, MLA Vemulawada. Previously also multiple issues had been created by the individual.

AND WHEREAS the undersigned after careful consideration of the available material and having due regard to the circumstances of the case, satisfied that it is necessary to place the services of Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla under suspension.

NOW, THEREFORE, in exercise of the powers conferred by sub-rule (1) of Rule 8 of Telangana State Civil Services (CC&A) Rules, 1991, the undersigned hereby placed the services of Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla under suspension from the date of communication of this order and he shall continue to be under suspension until further orders. He shall submit the official SIM & phone to AO, Collectorate, Rajanna Sircilla.

It is further ordered that this order will remain in force till further orders and the headquarters of Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla shall be at Sircilla headquarter only and he shall not leave the headquarters without prior permission of the undersigned. The said individual is entitled for subsistence allowance under F.R.53.

Sd/- Sandeep Kumar Jha, IAS.,
Collector & District Magistrate,
Rajanna Sircilla.

To
Sri V Sridhar, District Public Relation Officer, Rajanna Sircilla.
Copy submitted to the Commissioner, I& PR, Telangana, Hyderabad with a request to kindly ratify the above orders and communicate.
Copy to DTO, Rajanna Sircilla for necessary action.
// Attested //
Administrative Officer,
Collectorate, Rajanna Sircilla.

రాజన్న సిరిసిల్ల జిల్లా పౌర సంబంధాల అధికారి డీపీఆర్ఓ వీ శ్రీధర్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా అధికారుల మిత్రుల సంఘం వాట్సాప్ గ్రూప్ నందు ఓ కార్టూన్ డీపీఆర్ఓ షేర్ చేసిన విషయమై ప్రస్తావిస్తూ కలెక్టర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రామాజీపేట్ దుర్గా సన్నిధిలో కుంకుమ పూజ,పల్లకి సేవ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం లోని రామాజీపేట గ్రామంలో దేవీ శరన్నవరాత్రుల వేడుకలు నవ దుర్గ సేవ సమితి, శ్రీ దుర్గ సేవ సమితి ఆధ్వర్యం లో ఘనంగా జరుగుతున్నాయి.ఇట్టి వేడుకల్లో భాగంగా నవ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో దుర్గామాత పల్లకి సేవ కన్నుల పండుగగా జరిగింది.దీక్ష స్వాముల భగవన్నామ స్మరణ మధ్య గ్రామ పుర వీధుల గుండా పల్లకి సేవ కన్నుల పండుగగా జరిగింది.మహిళా భక్తులు మంగళ హారతులతో అమ్మవారికి స్వాగతం పలుకుతు ఊరేగింపులో పాల్గొన్నారు.అలాగే శ్రీ దుర్గా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో పురోహితులు చెరుకు రాజేశ్వర శర్మ వేదమంత్రాలతో మాతలచే సామూహిక కుంకుమార్చన పూజలు దేవి నామస్మరణతో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో నవదుర్గ సేవాసమితి,శ్రీ దుర్గ సేవ సమితి కమిటీ సభ్యులు,వివిధ పార్టీల గ్రామ,మండల నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**

మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ నవత మామ కట్కూరి మల్లయ్య బుధవారం అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అయన వెంట పోతారం సింగల్ విండో చైర్మన్ ఐలేని సాగర్ రావు బెజ్జంకి దుర్గయ్య అజయ్ తదితరులు పాల్గొన్నారు

## రాజన్న దేవస్థానంకు రూ. లక్ష విరాళం

**సూర్య, వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు కొత్తపెల్లి సత్యనారాయణ రూ. 1,00,116 విరాళంగా అందించారు. జగిత్యాల జిల్లా బ్రాహ్మణవాడకు చెందిన సత్యనారాయణ ఈ విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయానికి అందజేశారు.

## నూతనంగా నియమితులైన ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీకి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ కి సెక్రటరీ గా నూతనంగా నియమితులైన ఏజీఎం ఎస్.వెంకటాచారి ని ఆర్జీ-2 ఏరియా అధికారులు సన్మానించారు. సెక్రెటరీ గా నియమితులైన తరువాత మొదటిసారిగా ఆర్జీ-2 ఏరియా పర్యటనకి రాగా ఆయనకు ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య స్వాగతం పలికారు. ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రెటరీ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ మరింత మెరుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్జీ-2 ఏరియా లోని సింగరేణి కాలరీస్ హై స్కూల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సుజన్ మెహరా, డిజిఎం(ఈ%డ%యం) రాంరెడ్డి, డిజిఎం(ఐఈడీ)మురళీ క్రిష్ణ, ఎస్టేట్స్ అధికారి సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సర్వే అధికారి బందోపాధ్యాయ్, డివైపిఎం వేణు గోపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మొహమ్మద్, సివిల్ ఎస్ఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పూలనే దైవంగా కొలిచే గొప్ప పండుగ బతుకమ్మ

### - జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి

**సూర్య, వేములవాడ**

వేములవాడ కోర్టు ఆవరణలో బుధవారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళ న్యాయవా దులు జ్యూడిషల్ సిబ్బందితో కలిసి జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ దేవుళ్లను పూలతో పూజిస్తాము, కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే ఉందని, తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కర్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, మహిళా న్యాయవాదులు కొడిమ్యాల సంగీత, జక్కుల పద్మ, తమిరి అన్నపూర్ణ, మొగిలి సుజాత, బూర సరిత, మమత, నక్క వేద జ్యూడిషల్ మహిళా సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తును వినియోగించుకోవాలి

**సూర్య చందుర్తి**

సోలార్ విద్యుత్ వినియోగిం చుకోవాలని టీజీ రెడ్ కో మేనేజర్ మునీందర్ రెడ్డి అన్నారు.చందుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోలార్ విద్యుత్ పై అధికారులు అవగాహన బుధవారం కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజీ రెడ్ కో అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మిలక్ష్మీకాంతరావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలే

### - దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

దుర్గామాత అమ్మవారి దీవెనలు, ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దేవి శరన్నవరాత్రోత్సవాల్లో బాగంగా కమాన్పూర్ మండలం పేరపల్లి గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు అమ్మవారి దీవెనలతో సంతోషంగా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న మంత్రి అడ్లూరిలక్ష్మణ్ కుమార్

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామంలో నిర్వహించే దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, వికలాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్ , వైస్ చైర్మన్ రాజి రెడ్డి , రాఘవపట్నం గ్రామం అమ్మ భవాని సేవాసమితి అధ్యక్షులు సిరవేణి రవి ,ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీకాంత్ , భవాని స్వాములు కాసారపు ప్రవీణ్ , బుర్ర రాజశేఖర్ ,బుర్ర అనిల్, రమణారెడ్డి,వేణుగోపాల్, కృష్ణ, కొలకానీ జలంధర్, బోయపోతు రాజేషం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.